ఈనాడు అనంతపురం

శనివారం అక్టోబరు 12, 2024 | 11

అమ్మ దివ్యరూపం.. భక్తకోటి పరవశం



దసరా ఉత్సవాల సందర్భంగా శుక్రవారం జగన్మాత నామస్మరణతో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కొత్తూరు అమ్మవారి శాలలో భువనేశ్వరీ మాత, మహిషాసురమర్దిని, మూకాంబికా దేవీరూపాల్లో ఉత్సవ మూర్తులను అలంకరించారు.. జిల్లావ్యాప్తంగా పలు ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. - న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం

మండలానికొక వంటనూనె విక్రయ కేంద్రం

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాలశాఖ ద్వారా అనంతపురం నగరం రైతు బజారుతో పాటు మండలానికొకటి చొప్పున ప్రత్యేక విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి, వంట నూనెలు అందుబాటులో ఉంటాయని సంయుక్త కలెక్టర్ శివనారాయణశర్మ తెలిపారు. ఈ కేంద్రాలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు అందుబాటులో ఉంటాయన్నారు. శుక్రవారం నుంచి వంట నూనెల ధరలు తగ్గించడం జరిగిందన్నారు. ఈ కేంద్రాల్లో పామాయిల్ ధర కిలో రూ.118 నుంచి రూ.110, పొద్దుతిరుగుడు నూనె ధర కిలో రూ.127 నుంచి రూ.124 విక్రయించనున్నట్లు తెలిపారు. ఆధార్, రేషన్‌కార్డును వినియోగదారులంతా వంటనూనెల సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేసీ విజ్ఞప్తి చేశారు.

విద్యాశాఖ అధికారులపై విచారణకు ఆదేశం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: సమగ్రశిక్ష కార్యాలయంలో సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టుల మౌఖిక పరీక్షల నిర్వహణ, ఇతర అక్రమాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, సమగ్ర శిక్షా ఏపీసీ నాగరాజులపై విచారణకు ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈమేరకు వయోజన విద్యా శాఖ ఉప సంచాలకులు ఆంజనేయులును విచారణ కమిటీ అధికారిగా నియమించారు. నివేదిక సమర్పించాక తగిన చర్యలు తీసుకోనున్నారు.

కరవు సీమలో.. కృష్ణమ్మ పరవళ్లు

చెరువులకు హంద్రీనీవా జలాలు



ఆత్మకూరు మండలం రంగంపేట చెరువుకు జలకళ

ఈనాడు, అనంతపురం: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని చెరువులు కృష్ణమ్మ స్పర్శతో పరవశిస్తున్నాయి. రెండేళ్లుగా వర్షాభావ పరిస్థితులతో ఒట్టిపోయిన బోర్లు ఇప్పుడిప్పుడే జీవం పోసుకుంటున్నాయి. అనంతపురం జిల్లాలో 51, శ్రీసత్యసాయి జిల్లాలో 10 చెరువులను కృష్ణా జలాలతో నింపుతున్నారు. ఇప్పటికే 20 చెరువులు పూర్తిస్థాయిలో నిండాయి. మిగిలిన 41 చెరువులు ఒకటి, రెండు వారాల్లో నిండుతాయని అధికారులు చెబుతున్నారు. గతేడాది నుంచి సకాలంలో వర్షాలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ వస్తున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయిన దుస్థితి. గతేడాది బోర్ల కింద సాగుచేసిన పంటలు సైతం ఎండిపోయాయి. ఈ నేపథ్యంలో కాలువల ద్వారా చెరువులకు కృష్ణా జలాలు ఇస్తుండటంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

12 వేల ఎకరాలకుపైగా..

హంద్రీనీవా జలాలు ఆగస్టు 6వ తేదీన అనంతపురం జిల్లాకు చేరుకున్నాయి. ఇప్పటివరకు 7 టీఎంసీలు అందాయి. అనంతపురం సరిహద్దు 144వ కిలోమీటరు నుంచి 176వ కిలోమీటరు వరకు గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాల్లోని పలు చెరువులకు నీటిని మళ్లిస్తున్నారు. 176 నుంచి 181 కిలోమీటర్ల వరకు వజ్రకరూరులోని 6 చెరువులు, 186 నుంచి 205 కిలోమీటర్ల మధ్యలో ఉరవకొండలోని 9 చెరువులకు నీరు అందిస్తున్నారు. ఫేజ్-1 పరిధిలోని 36వ ప్యాకేజీ ద్వారా బెళుగుప్ప మండలంలోని 2 చెరువులను నింపుతున్నారు. ఫేజ్-2లో 224 నుంచి 232 కిలోమీటర్ల వరకు కూడేరు మండలంలోని 6 చెరువులకు నీటిని విడుదల చేశారు. గుంతకల్లు నియోజకవర్గంలో 2,940 ఎకరాలు, ఉరవకొండ నియోజకవర్గంలో 915 ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వనున్నారు. 36వ ప్యాకేజీ ద్వారా రాయదుర్గం పరిధిలోని కణేకల్లు మండలం కళేకుర్తి చెరువుకు ఇస్తున్నారు. ఫేజ్-2లోని బుక్కరాయసముద్రం, అనంత గ్రామీణం, ఆత్మకూరు, రాప్తాడు మండలాల్లోని చెరువులను నింపుతున్నారు. మొత్తంగా 12,039 ఎకరాలకు సాగునీరు అందించనున్నారు.

ఉమ్మడి జిల్లాలో హంద్రీనీవా నీరు నింపుతున్న చెరువుల వివరాలు

నియోజకవర్గం	చెరువులు	ఆయకట్టు
రాప్తాడు	28	8,529
గుంతకల్లు	06	2,940
శింగనమల	01	1,355
ఉరవకొండ	23	915
ధర్మవరం	01	323
రాయదుర్గం	01	82

అత్యధికంగా రాప్తాడు పరిధిలో..

రాప్తాడు నియోజకవర్గంలోనే అత్యధికంగా 28 చెరువులు ఉండగా.. వీటిలో ఇప్పటికే కొన్ని వందశాతం నిండాయి. మిగిలిన వాటిలో 70 శాతం నీరు చేరింది. అనంతపురం గ్రామీణం పరిధిలో 3, ఆత్మకూరు 11, రాప్తాడు 5, కనగానపల్లి 5, రామగిరిలో 4 చెరువులను హంద్రీనీవా నీటితో నింపుతున్నారు. శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని కనగానపల్లి, రామగిరి, ధర్మవరం మండలాల్లో 10 చెరువులను నింపుతూ 2,105 ఎకరాల ఆయకట్టుకు నీరందించనున్నారు.



ధర్మవరం మండలం రేగాటిపల్లి చెరువు..



పాతూరు మార్కెట్ వద్ద కొనుగోళ్ల సందడి

పండగవేళ నగర దారులు కిటకిట

దసరా పండగ వేళ అనంతపురం నగరం శుక్రవారం ఏ ప్రాంతం చూసినా కిక్కిరిసింది. పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ నియంత్రించడానికి తిప్పలు పడాల్సి వచ్చింది. పాతూరు మార్కెట్ వద్ద రెండు రోజుల నుంచే విపరీతంగా రద్దీ పెరిగింది. శుక్రవారం కనీసం నడవడానికే ఇబ్బంది ఏర్పడింది. పాతూరులోని బసవన్న కట్ట వద్ద నుంచి తాడిపత్రి బస్టాండ్ చెన్నకేశవ ఆలయం వరకు, గుత్తి రోడ్డు నాలుగు లైట్లు కూడలి, పాతూరులోని సీలం టాకీసు వరకు రద్దీగా మారింది. కొత్తూరు, కమలానగర్‌లోని ప్రతి వీధి కొనుగోలుదారులతో నిండిపోయింది. - అనంత నగరపాలక, న్యూస్‌టుడే



కిక్కిరిసిన తాడిపత్రి రోడ్డు..

దుకాణాలు 136.. దరఖాస్తులు 3,144



అనంతలో అధికం, తాడిపత్రిలో అత్యల్పం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: కొత్త ప్రైవేటు మద్యం దుకాణాలకు దరఖాస్తుల గడువు శుక్రవారంతో ముగిసింది. ఆన్‌లైన్‌లో వేసేందుకు సాయంత్రం 7 గంటలకే ముగిసినా, ఆఫ్‌లైన్‌లో రాత్రి 9 గంటల వరకూ ప్రక్రియ కొనసాగింది. రాత్రి 12 గంటలకు దరఖాస్తు చేసుకోవడానికి సమయం ఉండటంతో సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. అనంతపురం జిల్లాలోని 10 ఎక్సైజ్‌స్టేషన్ల పరిధిలో 136 షాపులకు గాను 3,144 దరఖాస్తులు వచ్చాయి. వాటి ద్వారా రూ.62.88 కోట్లు ఫీజుల రూపంలో వసూలైంది. అత్యధికంగా అనంతపురం నగరంలో 30 దుకాణాలకు 1,056 అప్లికేషన్లు రాగా, సగటున 35కి పైగా నమోదు అయ్యాయి. బుక్కరాయసముద్రం పరిధిలో 15 షాపులకు 522 దరఖాస్తులు రాగా, సగటు 34గా ఉంది. జిల్లాలో అత్యల్పంగా తాడిపత్రి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 16 దుకాణాలకు కేవలం 97 మాత్రమే వచ్చాయి. అంటే సగటున 6 దరఖాస్తులు అందాయి. తాడిపత్రి పట్టణంలో 9 షాపులకు 27, రూరల్‌లో 3 షాపులకు 7, యల్లనూరులో ఒక షాపునకు 20, పుట్లూరులో 2 రెండింటికి 41, పెద్దపప్పూరులో ఒక షాపునకు 2 దరఖాస్తులు అందాయి.

విడపనకల్లులో..

జిల్లాలో అత్యధికంగా ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని విడపనకల్లు మండల కేంద్రంలో 111వ దుకాణానికి 51 దరఖాస్తులు వచ్చాయి. అదే కేంద్రంలోని షాపునకు 47 అందాయి. ఈ స్టేషన్ పరిధిలో మొత్తం 9 షాపులకు గాను 255 అప్లికేషన్లు వచ్చాయి.


జేఎన్టీయూలో మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ

ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ జగదీశ్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ రోజున పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ పి.జగదీశ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 16 నుంచి రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలు కానున్న నేపథ్యంలో మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తుల స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. ఈ నెల 14న ఉదయం 8 గంటల నుంచి లాటరీ పద్ధతి ద్వారా దుకాణాల కేటాయింపు ప్రక్రియ జరుగనుంది. ఈ ప్రక్రియ అనంతపురంలోని జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో జరుగనుంది. అక్కడి ఏర్పాట్లు, బందోబస్తు చర్యలు, పార్కింగ్ ప్రదేశాలు, తదితరాలను ఎక్సైజ్, స్థానిక పోలీసు అధికారులతో కలిసి ఎస్పీ శుక్రవారం పరిశీలించారు. లాటరీ ప్రక్రియ సజావుగా జరిగేలా సూచనలు జారీ చేశారు. ఎస్పీతో పాటు అనంతపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామమోహన్‌రెడ్డి, అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు, వన్‌టౌన్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో సవరణలు

క్లెయిమ్‌లు 36,978 ➡ కొత్త దరఖాస్తులే ఎక్కువ దాఖలు



జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే

అనంత జిల్లా వ్యాప్తంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం వేగంగా సాగుతోంది. ఈనెల 29న ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేయనున్న దృష్ట్యా పెండింగ్ క్లెయిమ్‌ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. క్లెయిమ్‌ల దాఖలు, పరిష్కారం ఏకకాలంలో సాగింది. ఇప్పటి దాకా ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 36,978 క్లెయిమ్‌లు దాఖలు అయ్యాయి. అత్యధికంగా కొత్తగా ఓటు నమోదు కోసం 18,301 మంది ఫాం-6 దరఖాస్తు చేసుకోవడం విశేషం. మొత్తం 6131 మంది అర్జీలను తిరస్కరించగా.. 11,393 మంది దరఖాస్తులకు ఆమోదం లభించింది. మరోవైపు.. ఒకరికి రెండు.. అంతకంటే ఎక్కువ కల్గిన ఓట్లు, మృతులు, శాశ్వత వలస.. తదితర కారణాలతో ఫాం-7 కింద 6756 మంది అర్జీలు ఇచ్చారు. వాటిలో 878 మంది క్లెయిమ్‌లను తిరస్కరించారు. చిరునామా, బూత్, నియోజకవర్గాల మార్పు కోసం ఫాం-8 కింద 11,912 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 9547 క్లెయిమ్‌లకు ఆమోదం లభించింది. పెండింగ్‌లో ఉన్న వాటిపై ఈనెలాఖరు తర్వాతే పరిష్కారంపై దృష్టి సారిస్తారు. ఇప్పటికే నిర్దేశిత వెబ్‌సైట్‌ను(ఫ్రీజ్) మూసేశారు.

ఫాం-6, 7, 8 సంబంధించిన వివరాలు ఇలా..

దరఖాస్తు	దాఖలైన క్లెయిమ్‌లు	తొలగింపు	ఆమోదం	పెండింగ్
ఫాం-6	18,301	6,131	11,393	786
ఫాం-7	6,756	878	3,806	2,072
ఫాం-8	11,912	1,556	9,547	809
మొత్తం	36,978	8,565	24,746	3,667

అనంత అర్బన్‌లోనే అధికం

అనంత జిల్లాలో ఫాం-6, 7, 8 దరఖాస్తులు ఎక్కువగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోనే దాఖలు అయ్యాయి. కొత్తవి ఏకంగా 3121, తొలగింపునకు సంబంధించి 1881, మార్పుచేర్పులకు 2,961 ప్రకారం వచ్చాయి. తర్వాత రాప్తాడు, గుంతకల్లు, తాడిపత్రి, రాయదుర్గం కళ్యాణదుర్గం నియోజకవర్గాలు ఉన్నాయి. రాప్తాడు పరిధిలో తొలగింపు క్లెయిమ్‌లు రావడంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఫాం-7 కింద కళ్యాణదుర్గం 64.34, రాప్తాడు 53.44, తాడిపత్రిలో 36.24 శాతం క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. బీఎల్‌ఓలు ఇంటింటా సర్వే ప్రక్రియ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 99.86 శాతం మేరకు సర్వే పూర్తి చేశారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 29న ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేస్తారు. తర్వాత క్లెయిమ్‌ల పరిష్కారం, ఫాం-6, 7, 8 దరఖాస్తుల స్వీకరణ జరగనుంది. తదనంతరం తుది జాబితా సిద్ధం కానుంది.

కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన

జిల్లాలో కొత్తగా 13 పోలింగ్ కేంద్రాలు(పీఎస్) అవసరమని జిల్లా ఎన్నికల అధికారి ప్రతిపాదించారు. 1500 ఓట్ల కంటే ఎక్కువ ఉండటంతో రేషనలైజేషన్ కింద కొత్తగా పీఎస్‌లు కావాలని సిఫార్సు చేశారు. అనంత అర్బన్ పరిధిలో ఎనిమిది, తాడిపత్రి, రాప్తాడు పరిధిలో రెండు చొప్పున, ఉరవకొండ పరిధిలో ఒకటి అవసరమని ప్రతిపాదించారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 2,213 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ప్రతి పీఎస్‌లోనూ వెయ్యిలోపే ఓటర్లు ఉన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి బూత్‌లో 1500 ఓట్లలోపే ఉండాలి. అందుకే రేషనలైజేషన్ చేస్తున్నారు. కొత్తగా 13 బూత్‌లు చేరితే.. మొత్తం 2226 పోలింగ్ కేంద్రాలు అవుతాయి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి తుది ఓటరు జాబితా సిద్ధం కానుంది.

చువ్వలు గుచ్చుకుంటే అంతే..






జాతీయ రహదారి నుంచి అనంత నగరంలోనికి వచ్చే గుత్తి మార్గంలో నిత్యం వేలాదిగా రాకపోకలు సాగిస్తుంటారు. తడకలేరు వాగు వద్ద వంతెన విభాగినిపై పలుచోట్ల ఇనుప చువ్వలు దెబ్బతిన్నాయి వాటిని తొలగించకుండా అలాగే వదిలేయడంతో జాతీయ రహదారిపై ప్రమాదకరంగా మారాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. - ఈనాడు, అనంతపురం

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు శుభవార్త

డీఎస్సీకి ఉచిత శిక్షణ



సాంఘిక సంక్షేమ భవన సముదాయం

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కూటమి ప్రభుత్వం శుభవార్తను అందించింది. సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా డీఎస్సీ శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ సిద్ధం అయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ విడుదలైంది. పేద ప్రతిభా వంతులైన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి దారి చూపారు. రెసిడెన్షియల్‌తోపాటు నాన్ రెసిడెన్షియల్ ప్రాతిపదికన శిక్షణ ఇవ్వనున్నారు. టెట్ ఉత్తీర్ణులై ఉంటే వారికి స్క్రీనింగ్ టెస్టు నిర్వహిస్తారు. ఈ టెస్టులో 85 శాతం, టెట్ నందు పొందిన మార్కుల్లో 15 శాతం వెయిటేజీ ఉంటుంది. దీని ప్రకారం వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉన్నవారిని ఎంపిక చేస్తారు. స్థానిక సచివాలయంలో 6 ప్రామాణిక అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎంపిక ఉంటుంది. శిక్షణ ఇచ్చేందుకు ఎంప్యానెల్‌మెంటు కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 14 లోగా తాడేపల్లిలోని సాంఘిక సంక్షేమశాఖ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలి. శుక్రవారం సాయంత్రం నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్సు ద్వారా సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు లావణ్య వేణి పలు అంశాలను వివరించారని సాంఘిక సంక్షేమ సంచాలకులు ఖుష్బు కొఠారి వెల్లడించారు.

దరఖాస్తు చేయడానికి వెబ్‌సైట్: jnanabhumi.ap.gov.in
చివరి తేదీ: 21.10.2024
ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్టు: 27.10.2024
అర్హులు: టెట్ ఉత్తీర్ణత.

పశ్చిమ మండలాల్లో వర్షం

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: అనంత జిల్లాలో గురువారం రాత్రి పశ్చిమ మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఆయా మండలాల్లో వేరుసెనగ పంట కోతలు ప్రారంభమయ్యాయి. వాన కురవడంతో పంట తడిసిపోయింది. బొమ్మనహాళ్ మండల పరిధిలోని వేదవతి నది పొంగిపొర్లడంతో వందలాది ఎకరాల్లో వరి పంట నీటి మునిగింది. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మండలాల వారీగా వర్షపాతం పరిశీలిస్తే.. ఆత్మకూరు మండలంలో 55.2 మి.మీల అత్యధిక వర్షం కురిసింది. కణేకల్లులో 37.0, బెళుగుప్ప 34.6, డి.హీరేహాళ్ 33.0, బ్రహ్మసముద్రం 32.0, రాయదుర్గం 30.6, గుమ్మఘట్ట 26.8, కళ్యాణదుర్గం 26.4, కందుర్పి 20.6. బొమ్మనహాళ్, శెట్టూరు మండలాల్లో 20.2 మి.మీ చొప్పున, కూడేరు 10.0, కంబదూరు, ఉరవకొండ, అనంతపురం, యాడికి, గుంతకల్లు, విడపనకల్లు మండలాల్లో జల్లులు పడ్డాయని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి అశోక్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.



శనగ సాగుకు అనుకూలమే..

జిల్లాలో రబీ సీజన్ ప్రారంభం నుంచి వర్షాలు కురుస్తున్నాయి. దుక్కులు చేసుకునేందుకు ఎంతో అనుకూలం. ప్రధానపంట పప్పుశనగ. ఈనెల 15 నుంచి నవంబరు 15 తేదీ వరకు శనగ పంట వేసుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈనెల 11 నాటికి సాధారణ వర్షపాతం 53.9 మి.మీ కురవాల్సి ఉండగా ఇప్పటికే 56.0 మి.మీ నమోదైంది. ఈనెల 14 నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం శనగ విత్తన కేటాయింపులు, రాయితీ ఇప్పటికే ప్రకటించింది. పది రోజుల క్రితమే రైతు సేవా కేంద్రాల్లో నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. 19 వేల క్వింటాళ్ల విత్తనం కావాలని సుమారు 14 వేల మంది రైతులు పేర్లు నమోదు చేసుకున్నారు. వచ్చే వారం నుంచి విత్తనం పంపిణీకి వ్యవసాయ శాఖ కసరత్తు చేస్తోంది.

పండగలకు ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు: దసరా, దీపావళి పండగలను పురస్కరించుకొని రద్దీని అధిగమించడానికి గుంతకల్లు మీదుగా రెండు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. జాల్నా - తిరుపతి మధ్య రైళ్లు నడపనున్నట్లు పేర్కొన్నారు. జాల్నాలో రైలు (07621) ఈనెల 13, 20, 27, నవంబరు 3వ తేదీల్లో బయలుదేరి రాయచూరు, ఆదోని, గుంతకల్లు, తాడిపత్రి మీదుగా తిరుపతికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు(07622) తిరుపతి నుంచి ఈనెల 14, 21, 28, నవంబరు 4వ తేదీల్లో వెళ్తుందన్నారు. రైలు జాల్నాలో సాయంత్రం 7.10 గంటలకు బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 6.30కు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతిలో రాత్రి 9.10కి బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 7 గంటలకు జాల్నా చేరుకుంటుంది.

రీ సర్వేతో ముప్పుతిప్పలు!

పరిష్కారం చూపాలని రైతుల వేడుకోలు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: భూ వివాదాలు, విస్తీర్ణం ఇతర వివాదాలకు పరిష్కారం చూపుతామంటూ వైఎస్సార్ జగనన్న భూరక్ష కార్యక్రమాన్ని గత వైకాపా ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా చేపట్టింది. రీ సర్వే తరువాత వేలాది మంది రైతులు పాసుపుస్తకాలు, వెబ్‌ల్యాండ్‌లో నమోదైన వివరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



● డ్రోన్ ద్వారా రెండు విడతలలో రీ సర్వే పూర్తి చేశారు. సర్వే తరువాత విస్తీర్ణం, సర్వే నంబరు తదితర వివరాల నమోదులో పలువురు అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారు. డ్రోన్ ద్వారా సర్వే పూర్తి చేసి రైతులకు సర్వే నంబర్ల వారీగా కాకుండా సంశిష్టంగా (ఏకీకృతంగా) ఎల్‌పీఎస్‌లు నమోదు చేశారు. ఒకే సర్వే నంబరు అయి ఉండి, సబ్ డివిజన్ అయిన వారికి వెబ్‌ల్యాండ్ ద్వారా 1బీ వస్తోంది. కాని వాటికి భూమిలో భాగం ఉన్న రైతులందరికీ కలిపి ఒకే ఎల్‌పీఎస్ వస్తున్నాయి. వెబ్‌ల్యాండ్‌లో కాకుండా మీ భూమి ద్వారా మాత్రమే వారికి 1బీలు వస్తున్నాయి. వీటితో రుణాల నవీకరణకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు పంట రుణం పెంచుకునే అవకాశం ఉన్నప్పటికీ ఒక్కొక్కరికి 1బీ అందే అవకాశం లేకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయి. పాత రుణాన్ని నవీకరించుకోవాలన్నా తిప్పలే. అదే రుణంతో కొనసాగాల్సి వస్తోంది. ఎల్‌పీఎస్‌లతో క్రయ, విక్రయాలకు అవకాశం లేకుండా పోయింది. వాస్తవ విస్తీర్ణం కన్నా ఒక రైతుకు ఎక్కువగా, మరో రైతుకు తక్కువగా భూ విస్తీర్ణం నమోదైన దుస్థితి.

ఏడుగురికి ఒకే ఎల్‌పీఎస్..

''సీకేపల్లి మండలం ప్యాదిండి గ్రామంలో సర్వే నంబరు 415లో 35 ఎకరాల పట్టా భూమి ఉంది. అందులో ఏడుగురు రైతులకు ఒక్కొక్కరికీ ఐదెకరాల విస్తీర్ణం ఉంది. గతంలో ఏడుగురికి ఐదెకరాల విస్తీర్ణం ఉండగా రీ సర్వే తరువాత ఒకరికి 15 సెంట్లు ఎక్కువగా మరొకరికి అంతే విస్తీర్ణం తక్కువగా నమోదైంది. ముందు ఉన్న భూమి దస్త్రాలు ఎలా ఉన్నాయో యథావిధిగా ఉంటేనే రీ సర్వేను అంగీకరిస్తామని లేకుంటే ససేమిరా అని చెప్పాం. అందరికీ ఒకే ఎల్‌పీఎస్ కేటాయించడం వల్ల ఈ పంట నమోదు చేయించుకోలేకపోయాం. క్రయ, విక్రయాలు చేసుకోవాలన్నా కుదరడం లేదు' అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

అందరూ వస్తేనే చేస్తామంటున్నారు



నా పేరున మూడెకరాల భూమి ఉంది. నా సర్వే నంబరులోనే మరో ఆరుగురు రైతులకు సంశిష్టంగా (కలిపి) భూమి ఉంది. ఈ పంట నమోదు చేయమని ఆర్‌బీకే అధికారులను సంప్రదిస్తే మీ భూమిలోని రైతులంతా కలిసి వస్తేనే వివరాలు నమోదు చేస్తామని సమాధానమిచ్చారు. మాలో కొంతమందికి ఎక్కువగా ఉన్నట్లు, కొంతమందికి తక్కువగా ఉన్నట్లు వచ్చింది.
- తలారి నరేంద్ర, ప్యాదిండి

బిందుసేద్య పరికరాలు అందాలంటే గగనమే



ప్రభుత్వం బిందు సేద్యపు పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నా. పది రోజుల్లోనే పరికరాలు అందిస్తామని తెలపడంతో ఇటీవల కురిసిన వర్షానికి ఆరెకరాలలో వేరుసెనగ సాగు చేశా. దరఖాస్తు చేసిన 15 రోజుల తరువాత స్ప్రింక్లర్ల కోసం కంపెనీ అధికారులను సంప్రదించా. భూమికి సంబంధించి 1బీ తీసుకురావాలన్నారు. భూమి మొత్తం ఐదుగురు అన్నదమ్ముల పేరున కలిపి ఉంది. అందరికీ కలిపి ఒకే ఎల్‌పీఎస్ వస్తోంది. నా పేరున విడిగా 1బీ రావడం లేదు. చేసేదేం లేక రూ.50 వేలు వెచ్చించి వ్యాపారస్థుల వద్ద పంట కోసం స్ప్రింక్లర్లు కొనుగోలు చేయాల్సి వచ్చింది.
- మల్లేశ్, నామాల గ్రామం

గుర్తు తెలియని మహిళ ఫొటోతో పాసుపుస్తకం



నా భార్య పేరున 4.80 ఎకరాల భూమి ఉంది. రీ సర్వేకి ముందు ఆమె ఫొటోతోనే ప్రభుత్వ రాజముద్రతో పాసు పుస్తకం ఉండేది. రీ సర్వే తరువాత ఎవరో గుర్తు తెలియని మహిళ ఫొటోతో పాసు పుస్తకం మంజూరు చేశారు. కవర్ పేజీపై జగన్ ఫొటో ఉంది. పైగా గతంలో ఉన్న భూమి కంటే అర ఎకరం విస్తీర్ణం తగ్గింది.
- పోతలయ్య, ప్యాదిండి

జీఎస్టీ బకాయి వసూళ్లలో ప్రథమస్థానం


శేషాద్రి

అనంతపురం (అరవిందనగర్) న్యూస్‌టుడే: వాణిజ్య పన్నుల అధికారులు జిల్లాలో ఆరు నెలలుగా జరిపిన ఆడిట్స్, సరకు రవాణా వాహన తనిఖీలు, పన్ను బకాయి వసూళ్లలో ఉమ్మడి అనంతపురం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, 2023-2024 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు నాటికి పన్ను వసూలు లక్ష్యం రూ.442 కోట్లు. కాగా రూ.376 కోట్లు పన్ను వసూలుతో 10 శాతం వృద్ధి నమోదు సాధ్యపడిందని జీఎస్టీ రాష్ట్ర పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ శేషాద్రి తెలిపారు.

● జిల్లావ్యాప్తంగా 57 వేల మంది డీలర్లు ఉన్నారని, సకాలంలో రిటర్న్లు దాఖలు చేయని వారి నుంచి జరిమానా, అపరాధ రుసుం 18 శాతం కట్టాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నా రిటర్న్లు దాఖలు చేయని వారిని గుర్తించి వారికి అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. సరుకుల అక్రమ రవాణా వాహనాలపై ఆకస్మిక తనిఖీలు ముమ్మరం చేసామని, ఆరు మాసాలుగా జరిపిన ఆకస్మిక తనిఖీల ద్వారా రూ.75 కోట్లు వసూలు చేసినట్లు వివరించారు. నిర్మాణ రంగం, గుత్తేదారుల ద్వారా పన్ను వసూలు రూ.42 కోట్లు ఉన్నట్లు తెలిపారు. సిమెంట్ పరిశ్రమల ద్వారా రూ.87 కోట్లు, స్టీలు పరిశ్రమ ద్వారా రూ.3 కోట్లు, మొబైల్ ఫోన్లు రూ.22.4 కోట్లు, ఎలక్ట్రికల్ రెడీమేడ్ దుస్తుల రూ.67.32 కోట్లు, ఎరువులు, రసాయన మందులు రూ.2.55 కోట్లు వసూలైనట్లు వివరించారు. తప్పుడు రిజిస్ట్రేషన్‌తో జీఎస్టీ ఎగవేస్తున్న 100 సంస్థల జాబితా కేంద్ర కార్యాలయం నుంచి అందిందని, అందులో 9 కేసులు నకిలీలుగా గుర్తించినట్లు తెలిపారు.

సాగు, తాగునీటి సమస్యపై సీపీఎం బస్సుయాత్ర

ఆజాద్‌నగర్ (అనంతపురం): జిల్లాలో సాగు, తాగు నీరు సమస్యలపై ఈ నెల 15 నుంచి 20 వరకు బస్సుయాత్ర నిర్వహించనున్నట్లు సీపీఎం ప్రకటన విడుదల చేసింది. తుంగభద్ర డ్యాంకు కొత్త గేట్లను అమర్చాలని, హెచ్చెల్సీ ఆధునికీకరణ హంద్రీనీవా ఆయకట్టు భూములకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేసింది.

చింతలరాయుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం


ధ్వజారోహణ నిర్వహిస్తున్న అర్చకులు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రిలో ప్రసిద్ధి గాంచిన చింతలరాయుడి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ధ్వజారోహన కార్యక్రమాన్ని అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చింతల వెంకటరమణస్వామి, భూదేవి, శ్రీదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని పట్టు వస్త్రాలతో అలంకరించి శేషవాహనంపై కొలువుతీర్చి పురవీధుల గుండా ఊరేగించారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు.


శేషవాహనంపై చింతలరాయుడు

పురుషుల ఫుట్‌బాల్ ఛాంపియన్ సత్యసాయి జిల్లా జట్టు


విజేత జట్టుకు కప్ అందిస్తున్న నిర్వాహకులు

హిందూపురం, న్యూస్‌టుడే: గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ పోటీల్లో సత్యసాయి జిల్లా జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్‌లో కర్నూలు జట్టుతో తలపడి విజేతగా నిలిచి కప్ కైవశం చేసుకొందని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జేవీ అనిల్‌కుమార్ తెలిపారు. జట్టు కోచ్ గా బీకే మహమ్మద్ సలీమ్, మేనేజర్‌గా కె.ఇర్షాద్ అలీ వ్యవహరించినట్లు ఆయన పేర్కొన్నారు. జట్టు సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

12 మందికి గాయాలు


పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

గార్లదిన్నె, న్యూస్‌టుడే : గార్లదిన్నె మండలంలోని తిమ్మంపేట సమీపంలో 44వ జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సు డ్రైవరు అప్రమత్తతతో భారీ ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రం జహీరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 52 మంది ప్రయాణికులతో బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈక్రమంలో హైదరాబాదు నుంచి బెంగళూరుకు బెల్లంపాకు లోడుతో వెళ్తున్న ట్యాంకరును డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో తిమ్మంపేట సమీపంలో బస్సు ముందు భాగాన్ని ఢీకొంది. ఈఘటనతో బస్సు బోల్తా పడింది. బస్సులో ప్రయాణిస్తున్న హైదరాబాదుకు చెందిన గోపికృష్ణ, అక్షిత్‌బాబు, భూపతి, పూర్ణిమ, శ్యామల, అన్నెగౌడ్, వైఆర్‌రెడ్డి, మునిస్వామి, లాలుబాషా, శ్రీకాకుళం చెందిన విశ్వనాథరావు, కర్నూలు జిల్లా లక్ష్మీపురానికి చెందిన గురుమూర్తి, బస్సు డ్రైవరు రాము, ట్యాంకరు డ్రైవరు వసంతరావు గాయపడ్డారు. వీరిని అత్యవసర చికిత్స కోసం పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరికొంత మందిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వీరిలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. మిగిలిన ప్రయాణికులను పోలీసులు హైదరాబాదుకు చెందిన మరో బస్సులో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చారు. ఘటనా స్థలాన్ని శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్సై గౌస్‌బాషా పరిశీలించి ట్యాంకరు డ్రైవరు వసంతరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చేనేత కార్మికుడి బలవన్మరణం


రంగా

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని రామ్‌నగర్‌కు చెందిన చేనేత కార్మికుడు ఉడుముల రంగా(45) అప్పులు తీర్చలేక మగ్గం షెడ్డులో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నెల 9న ఊరికి పోతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లారు. అదే రోజు రాత్రి మగ్గం షెడ్డులో లుంగీతో ఉరి వేసుకున్నారు. రెండు రోజులుగా షెడ్డు నుంచి మగ్గం నేసే చప్పుడు వినిపించక పోవడంతో శుక్రవారం స్థానికులు వెళ్లి చూశారు. అతడు ఉరి తాడుకు వేలాడుతుండటాన్ని గమనించి కుటుంబ సభ్యులకు, టూటౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. భార్య రేవతి, కుమారుడు, కుమార్తె అక్కడికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. చేనేత మగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషించుకునే రంగా వడ్డీ వ్యాపారుల వద్ద రూ.6లక్షల వరకు అప్పు చేశారు. వాటిని తీర్చేందుకు ఇంటిని అమ్మేశారు. అయినా అప్పు తీరకపోవడంతో రామ్‌నగర్ శివారులో షెడ్డు ఏర్పాటు చేసుకొని మగ్గం నేసేవారు. అప్పులిచ్చిన వారు తరచూ ఇంటి వద్దకు వస్తుండటంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. అధిక వడ్డీలే ప్రాణం తీశాయని తోటి చేనేత కార్మికులు పేర్కొంటున్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్, భాజపా నాయకులు రంగా కుటుంబాన్ని పరామర్శించి, రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. తెదేపా పట్టణాధ్యక్షుడు పరిశే సుధాకర్, నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు అందజేశారు. టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. చేనేతజౌళిశాఖ ఏడీ శ్రీనివాసరెడ్డి శుక్రవారం రామ్‌నగర్‌లోని రంగా నివాసానికి వెళ్లి విచారణ చేపట్టారు. అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు ఏడీకి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వారికి రూ.3వేలు అందజేశారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేందుకు ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

పది తులాల బంగారం, నగదు అపహరణ


వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీమ్, సీఐ మనోహర్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లులోని హనుమేష్ నగర్‌లో దుండగులు ఇంటి తాళం పగలగొట్టి రూ.1.20 లక్షల నగదు, పది తులాల బంగారు ఆభరణాలను చోరీ చేశారని బాధితుడు కాకర్ల రంగనాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం చోరీ విషయం వెలుగు చూసింది. రంగనాయకులు హనుమేష్ నగర్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాలికల వసతి గృహం ఎదురుగా ఉన్న ఇంటిపై అద్దెకు ఉన్నారు. ఇతని ఆరోగ్యం బాగ లేకపోవడంతో వైద్యం కోసం మంగళవారం భార్యతో కలిసి అనంతపురం వెళ్లారు. వైద్యుడు లేకపోవడంతో రెండు రోజుల పాటు బంధువుల ఇంట్లో ఉన్నారు. ఈక్రమంలో ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో శుక్రవారం ఉదయం ఇంటి యజమాని బాధితులకు, పోలీసులుకు సమాచారం ఇచ్చారు. ఉదయం 11గంటలకు బాధితులు ఇంటికి చేరుకున్నారు. దుండగులు ఇంటి ఐరన్ గ్రిల్ తాళం తీసి బీరవాను పగలగొట్టి రూ.1.20 లక్ష నగదు, పది తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారని బాధితులు వాపోయారు. పోలీసులు డ్వాగ్‌స్కాడ్‌ను, క్లూస్‌టీమ్‌ను రప్పించారు. క్లూసీటీమ్ బృందం లోపల వేలిముద్రలను సేకరించారు. ఒకటో పట్టణ సీఐ మనోహర్ చోరీ జరిగిన ఇంటిని పరిశీలించి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. డీఎస్పీ కార్యాలయం దగ్గరలోనే చోరీ జరగడం గమనార్హం.

పండగలకు ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు: దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని రద్దీని అధిగమించడానికి గుంతకల్లు మీదుగా రెండు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. జాల్నా - తిరుపతి మధ్య రైళ్లు నడపనున్నట్లు పేర్కొన్నారు. జాల్నాలో రైలు (07621) ఈనెల 13, 20, 27, నవంబరు 3వ తేదీల్లో బయలుదేరి రాయచూరు, ఆదోని, గుంతకల్లు.. తాడిపత్రి మీదుగా తిరుపతికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు(07622) తిరుపతి నుంచి ఈనెల 14, 21, 28, నవంబరు 4వ తేదీల్లో వెళ్తుందన్నారు. రైలు జాల్నాలో సాయంత్రం 7.10 గంటలకు బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 6.30కు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతిలో రాత్రి 9.10కి బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 7 గంటలకు జాల్నా చేరుకుంటుంది.

రీ సర్వేతో ముప్పుతిప్పలు!

పరిష్కారం చూపాలని రైతుల వేడుకోలు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: భూ వివాదాలు, విస్తీర్ణం ఇతర వివాదాలకు పరిష్కారం చూపుతామంటూ వైఎస్సార్ జగనన్న భూరక్ష కార్యక్రమాన్ని గత వైకాపా ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా చేపట్టింది. రీ సర్వే తరువాత వేలాది మంది రైతులు పాసుపుస్తకాలు, వెబ్‌ల్యాండ్‌లో నమోదైన వివరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



● డ్రోన్ ద్వారా రెండు విడతలలో రీ సర్వే పూర్తి చేశారు. సర్వే తరువాత విస్తీర్ణం, సర్వే నంబరు తదితర వివరాల నమోదులో పలువురు అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారు. డ్రోన్ ద్వారా సర్వే పూర్తి చేసి రైతులకు సర్వే నంబర్ల వారీగా కాకుండా సంశిష్టంగా (ఏకీకృతంగా) ఎల్‌పీఎస్‌లు నమోదు చేశారు. ఒకే సర్వే నంబరు అయి ఉండి, సబ్ డివిజన్ అయిన వారికి వెబ్‌ల్యాండ్ ద్వారా 1బీ వస్తోంది. కాని వాటికి భూమిలో భాగం ఉన్న రైతులందరికీ కలిపి ఒకే ఎల్‌పీఎస్ వస్తున్నాయి. వెబ్‌ల్యాండ్‌లో కాకుండా మీ భూమి ద్వారా మాత్రమే వారికి 1బీలు వస్తున్నాయి. వీటితో రుణాల నవీకరణకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు పంట రుణం పెంచుకునే అవకాశం ఉన్నప్పటికీ ఒక్కొక్కరికి 1బీ అందే అవకాశం లేకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయి. పాత రుణాన్ని నవీకరించుకోవాలన్నా తిప్పలే. అదే రుణంతో కొనసాగాల్సి వస్తోంది. ఎల్‌పీఎస్‌లతో క్రయ, విక్రయాలకు అవకాశం లేకుండా పోయింది. వాస్తవ విస్తీర్ణం కన్నా ఒక రైతుకు ఎక్కువగా, మరో రైతుకు తక్కువగా భూ విస్తీర్ణం నమోదైన దుస్థితి.

ఏడుగురికి ఒకే ఎల్‌పీఎస్..

''సీకేపల్లి మండలం ప్యాదిండి గ్రామంలో సర్వే నంబరు 415లో 35 ఎకరాల పట్టా భూమి ఉంది. అందులో ఏడుగురు రైతులకు ఒక్కొక్కరికీ ఐదెకరాల విస్తీర్ణం ఉంది. గతంలో ఏడుగురికి ఐదెకరాల విస్తీర్ణం ఉండగా రీ సర్వే తరువాత ఒకరికి 15 సెంట్లు ఎక్కువగా మరొకరికి అంతే విస్తీర్ణం తక్కువగా నమోదైంది. ముందు ఉన్న భూమి దస్త్రాలు ఎలా ఉన్నాయో యథావిధిగా ఉంటేనే రీ సర్వేను అంగీకరిస్తామని లేకుంటే ససేమిరా అని చెప్పాం. అందరికీ ఒకే ఎల్‌పీఎస్ కేటాయించడం వల్ల ఈ పంట నమోదు చేయించుకోలేకపోయాం. క్రయ, విక్రయాలు చేసుకోవాలన్నా కుదరడం లేదు'' అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

అందరూ వస్తేనే చేస్తామంటున్నారు



నా పేరున మూడెకరాల భూమి ఉంది. నా సర్వే నంబరులోనే మరో ఆరుగురు రైతులకు సంశిష్టంగా (కలిపి) భూమి ఉంది. ఈ పంట నమోదు చేయమని ఆర్‌బీకే అధికారులను సంప్రదిస్తే మీ భూమిలోని రైతులంతా కలిసి వస్తేనే వివరాలు నమోదు చేస్తామని సమాధానమిచ్చారు. మాలో కొంతమందికి ఎక్కువగా ఉన్నట్లు, కొంతమందికి తక్కువగా ఉన్నట్లు వచ్చింది.

\- తలారి నరేంద్ర, ప్యాదిండి

బిందుసేద్య పరికరాలు అందాలంటే గగనమే



ప్రభుత్వం బిందు సేద్యపు పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నా. పది రోజుల్లోనే పరికరాలు అందిస్తామని తెలపడంతో ఇటీవల కురిసిన వర్షానికి ఆరెకరాలలో వేరుసెనగ సాగు చేశా. దరఖాస్తు చేసిన 15 రోజుల తరువాత స్ప్రింక్లర్ల కోసం కంపెనీ అధికారులను సంప్రదించా. భూమికి సంబంధించి 1బీ తీసుకురావాలన్నారు. భూమి మొత్తం ఐదుగురు అన్నదమ్ముల పేరున కలిపి ఉంది. అందరికీ కలిపి ఒకే ఎల్‌పీఎస్ వస్తోంది. నా పేరున విడిగా 1బీ రావడం లేదు. చేసేదేం లేక రూ.50 వేలు వెచ్చించి వ్యాపారస్థుల వద్ద పంట కోసం స్ప్రింక్లర్లు కొనుగోలు చేయాల్సి వచ్చింది.

\- మల్లేశ్, నామాల గ్రామం

గుర్తు తెలియని మహిళ ఫొటోతో పాసుపుస్తకం



నా భార్య పేరున 4.80 ఎకరాల భూమి ఉంది. రీ సర్వేకి ముందు ఆమె ఫొటోతోనే ప్రభుత్వ రాజముద్రతో పాసు పుస్తకం ఉండేది. రీ సర్వే తరువాత ఎవరో గుర్తు తెలియని మహిళ ఫొటోతో పాసు పుస్తకం మంజూరు చేశారు. కవర్ పేజీపై జగన్ ఫొటో ఉంది. పైగా గతంలో ఉన్న భూమి కంటే అర ఎకరం విస్తీర్ణం తగ్గింది.

\- పోతలయ్య, ప్యాదిండి

జీఎస్టీ బకాయి వసూళ్లలో ప్రథమస్థానం

అనంతపురం (అరవిందనగర్) న్యూస్‌టుడే: వాణిజ్య పన్నుల అధికారులు జిల్లాలో ఆరు నెలలుగా జరిపిన ఆడిట్స్, సరకు రవాణా వాహన తనిఖీలు, పన్ను బకాయి వసూలులో ఉమ్మడి అనంతపురం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, 2023-2024 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు నాటికి పన్ను వసూలు లక్ష్యం రూ.442 కోట్లు.. కాగా రూ.376 కోట్లు పన్ను వసూలుతో 10 శాతం వృద్ధి నమోదు సాధ్యపడిందని జీఎస్టీ రాష్ట్ర పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ శేషాద్రి తెలిపారు.




శేషాద్రి

● జిల్లావ్యాప్తంగా 57 వేల మంది డీలర్లు ఉన్నారని, సకాలంలో రిటర్నులు ఇవ్వని వారి నుంచి జరిమానా, అపరాధ రుసుం 18 శాతం కట్టాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నా రిటర్నులు దాఖలు చేయని వారిని గుర్తించి వారికి అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. సరకులు అక్రమ రవాణా వాహనాలపై ఆకస్మిక తనిఖీలు ముమ్మరం చేసామని, ఆరు మాసాలుగా జరిపిన ఆకస్మిక తనిఖీల ద్వారా రూ.75 కోట్లు వసూలు చేసినట్లు వివరించారు. నిర్మాణ రంగం, గుత్తేదారులు ద్వారా పన్ను వసూలు రూ.42 కోట్లు ఉన్నట్లు తెలిపారు. సిమెంటు పరిశ్రమల ద్వారా రూ.87 కోట్లు, స్టీలు పరిశ్రమ ద్వారా రూ.3 కోట్లు, మొబైల్ ఫోన్లు రూ.22.4 కోట్లు, టెక్స్‌టైల్స్, రెడీమేడ్ దుస్తులు రూ.67.32 కోట్లు, ఎరువులు, రసాయన మందులు రూ.2.55 కోట్లు వసూలైనట్లు వివరించారు. తప్పుడు రిజిస్ట్రేషన్లతో జీఎస్టీ ఎగవేస్తున్న 100 సంస్థల జాబితా కేంద్ర కార్యాలయం నుంచి అందిందని, అందులో 9 కేసులు నకిలీలుగా గుర్తించినట్లు తెలిపారు.

సాగు, తాగునీటి సమస్యపై సీపీఎం బస్సుయాత్ర


ఆజాద్‌నగర్ (అనంతపురం): జిల్లాలో సాగు, తాగు నీరు సమస్యలపై ఈ నెల 15 నుంచి 20 వరకు బస్సుయాత్ర నిర్వహించనున్నట్లు సీపీఎం ప్రకటన విడుదల చేసింది. తుంగభద్ర డ్యాంకు కొత్త గేట్లను అమర్చాలని, హెచ్చెల్సీ ఆధునికీకరణ హంద్రీనీవా ఆయకట్టు భూములకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేసింది.

చింతలరాయుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ధ్వజారోహణ నిర్వహిస్తున్న అర్చకులు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రిలో ప్రసిద్ధి గాంచిన చింతలరాయుడి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ధ్వజారోహన కార్యక్రమాన్ని అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చింతల వెంకటరమణస్వామి, భూదేవి, శ్రీదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని పట్టు వస్త్రాలతో అలంకరించి శేషవాహనంపై కొలువుతీర్చి పురవీధుల గుండా ఊరేగించారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు.



శేషవాహనంపై చింతలరాయుడు

పురుషుల ఫుట్‌బాల్ ఛాంపియన్ సత్యసాయి జిల్లా జట్టు

హిందూపురం, న్యూస్‌టుడే: గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ పోటీల్లో సత్యసాయి జిల్లా జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్‌లో కర్నూలు జట్టుతో తలపడి విజేతగా నిలిచి కప్ కైవశం చేసుకొందని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జేవీ అనిల్‌కుమార్ తెలిపారు. జట్టు కోచ్‌గా బీకే మహమ్మద్ సలీమ్, మేనేజర్‌గా కె.ఇర్షాద్ అలీ వ్యవహరించినట్లు ఆయన పేర్కొన్నారు. జట్టు సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు.



విజేత జట్టుకు కప్ అందిస్తున్న నిర్వాహకులు

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

12 మందికి గాయాలు

గార్లదిన్నె, న్యూస్‌టుడే : గార్లదిన్నె మండలంలోని తిమ్మంపేట సమీపంలో 44వ జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సు డ్రైవరు అప్రమత్తతతో భారీ ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రం జహీరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 52 మంది ప్రయాణికులతో బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈక్రమంలో హైదరాబాదు నుంచి బెంగళూరుకు బెల్లంపాకు లోడుతో వెళ్తున్న ట్యాంకర్ డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో తిమ్మంపేట సమీపంలో బస్సు ముందు భాగాన్ని ఢీకొంది. ఈఘటనతో బస్సు బోల్తా పడింది. బస్సులో ప్రయాణిస్తున్న హైదరాబాద్‌కు చెందిన గోపికృష్ణ, అక్షిత్‌బాబు, భూపతి, పూర్ణిమ, శ్యామల, అన్నెగౌడ్, వైఆర్‌రెడ్డి, మునిస్వామి, లాలుబాషా, శ్రీకాకుళం చెందిన విశ్వనాథరావు, కర్నూలు జిల్లా లక్ష్మీపురానికి చెందిన గురుమూర్తి, బస్సు డ్రైవరు రాము, ట్యాంకరు డ్రైవరు వసంతరావు గాయపడ్డారు. వీరిని అత్యవసర చికిత్స కోసం పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరికొంత మందిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వీరిలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. మిగిలిన ప్రయాణికులను పోలీసులు హైదరాబాదుకు చెందిన మరో బస్సులో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చారు. ఘటనా స్థలాన్ని శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్సై గౌస్‌బాషా పరిశీలించి ట్యాంకరు డ్రైవరు వసంతరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

ఉద్యాన పంటలతో భవిష్యత్తుకు బాటలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రాబోయే రోజుల్లో కృష్ణా జలాలు నియోజకవర్గానికి రానున్నాయని, పండ్ల తోటలు సాగు చేసుకొని రైతులు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం ప్రజావేదిక వద్ద ఈనెల 15న నిర్వహించే 'పల్లె పండగ' కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉద్యానవన పంటల సాగుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అధికంగా 3,500 ఎకరాల్లో అనుమతులు ఇచ్చారని, మరిన్ని ఎకరాల పండ్ల మొక్కల పెంపకానికి అనుమతులు వచ్చేలా చూస్తానని తెలిపారు. ఉపాధి హామీ కింద రహదారులు, బ్లాక్, అవెన్యూ ప్లానిటేషన్, గొర్రెలు, పశువుల షెడ్లను నిర్మించుకోవచ్చునన్నారు. పల్లె పండగ కార్యక్రమానికి కలెక్టర్ హాజరు కానున్నారని చెప్పారు. సీసీ, తారురోడ్లు, మురుగుకాలువలు, వీధిదీపాలు, తాగునీరు, పక్కా ఇల్లు, స్థలాలు, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉంటే తెలియజేస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, పక్కన అధికారులు

శెట్టూరు: కనుకూరు శివాలయంలో హైకోర్టు న్యాయవాది శేషాద్రి చౌదరి నిర్వహించిన దసరా నవరాత్రుల పూజలో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సబ్ జూనియర్ టెన్నీకాయిట్ జాతీయ, రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. నాయకులు శివశంకర్, మల్లికార్జునప్ప, గురుప్రసాద్, రామరాజు, తిప్పేస్వామి, నగేశ్, సర్పంచులు కుమార్, తిమ్మరాజు, విశ్రాంత డీఎస్పీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆస్పత్రిలో శుభ్రత పనులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు తొలగించడంతో ఆవరణం శుభ్రంగా మారింది. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు జనసేన జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసయ్య శుక్రవారం పొక్లెయిన్‌తో పనులు చేయించారు. రోగులకు ఇబ్బంది లేకుండా శుభ్రం చేయించామన్నారు.

కొనసాగుతున్న గాలింపు చర్యలు

కణేకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని యర్రగుంట గ్రామ శివారు హెచ్చెల్సీ 6ఎ డిస్ట్రిబ్యూటరీ వద్ద గట్టుపై ద్విచక్ర వాహనం ఆపి గురువారం సాయంత్రం అదృశ్యమైన రైతు కిశోర్‌కుమార్ (43) ఆచూకీ లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసుకున్నారు. శుక్రవారం రాత్రి వరకు గాలింపు చేపట్టినా ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు.

వంటనూనె విక్రయ కేంద్రాల ప్రారంభం

ఉరవకొండ: పెరిగిన వంటనూనె ధరలకు బదులుగా ప్రజలకు తక్కువ ధరకే వంటనూనెను అందించడానికి ఉరవకొండలో మూడు ప్రత్యేక కౌంటర్లను శుక్రవారం ఏర్పాటు చేశారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మహబూబ్ బాషా కోరారు. పామాయిల్ రూ.110, సన్‌ఫ్లవర్ రూ.124 లుగా విక్రయిస్తున్నట్లు తెలిపారు.

సీఐ గౌస్‌కు సన్మానం

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ గ్రామీణ సీఐ చిన్న గౌస్‌ను శుక్రవారం తెదేపా నాయకులు సత్కరించారు. తెదేపా మండల కన్వీనరు విజయభాస్కర్, పట్టణాధ్యక్షుడు రామాంజనేయులు, వైస్ ఎంపీపీ రాజేశ్ తదితరులు సర్కిల్ కార్యాలయంలో సీఐను కలిశారు. ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు శ్రీనివాసులు, శంకర సుదర్శన్, అఖిల్, లాలుస్వామి, బాబు, రమేశ్, ప్రభాకర్, సుధాకర్ పాల్గొన్నారు.

బెళుగుప్ప: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని సీఐ చిన్నగౌస్ సూచించారు. శుక్రవారం బెళుగుప్ప పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ


ఉరవకొండ: ధైర్యలక్ష్మీ అలంకారంలో ఉద్భవలక్ష్మీదేవి


ఉరవకొండ: మహిషా సురమర్దినిగా దుర్గాభవాని..


ఉరవకొండ: ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయంలో..


ఉరవకొండ: ఈశ్వరమ్మ ఆలయంలో


రాయదుర్గం గ్రామీణం: బొమ్మక్కపల్లిలో..



కళ్యాణదుర్గం గ్రామీణం: మల్లిపల్లిలో చౌడేశ్వరీదేవి..


కళ్యాణదుర్గం గ్రామీణం: మహిషాసురమర్దిని అలంకరణలో మారెమ్మ


కళ్యాణదుర్గం: మహిషాసురమర్దిని అలంకారంలో వాసవీమాత


రాయదుర్గం: కలశాలతో మహిళలు

అమ్మవారి దర్శనం.. మహాభాగ్యం


రాయదుర్గం: దుర్గాదేవిగా వాసవీమాత


బొమ్మనహాళ్: కొలగానహళ్లిలో..


రాయదుర్గం: మహిషాసుర మర్దినిగా బన్ని మహంకాళి


రాయదుర్గం: ప్రత్యేకాలంకరణలో కాళికాదేవి

దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని శుక్రవారం రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా నవరాత్రి వేడుకలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఆయా ఆలయాల్లో అమ్మవార్ల మూలవిరాట్‌లను విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయాల్లో పండగ వాతావరణం కనిపించింది. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. - న్యూస్‌టుడే, బృందం

పొంగిపొర్లిన వేదవతి హగరి


ఉద్దేహాళ్ వద్ద వేదవతి హగరిలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్న నీరు


రాయదుర్గం గ్రామీణం: వడ్రవన్నూరు ప్రధాన రహదారిలో కొట్టుకుపోయిన కల్వర్టు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మండలంలో గురువారం రాత్రి కురిసిన వర్షాలకు వేదవతి హగరి, కబ్బాలవంక ఎగువ ప్రాంతాల్లో వాగులు పొంగి పొర్లుతున్నాయి. మండలంలో 20.2 మి.మీ.ల వర్షపాతం నమోదైనట్లు ఏవో సాయికుమార్ తెలిపారు. ఎగువ ప్రాంతం కర్ణాటక నుంచి వరద పోటెత్తింది. హగరి, వంకల పరివాహక గ్రామాలైన కొలగానహళ్లి, లింగదహాళ్, కృష్ణాపురం, బండూరు, గౌనూరు, శ్రీరంగాపురం క్యాంపు, ఉద్దేహహాళ్, కల్లుదేవనహళ్లి, మైలాపురం తదితర గ్రామాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు మునిగిపోయాయి. ఇప్పటికే ఎకరానికి రూ.30 వేల వరకు ఖర్చు పెట్టామని, రెండుసార్లు వరి పంట నీట మునగడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోయారు. **రాయదుర్గం గ్రామీణం:** వడ్రవన్నూరు ప్రధాన రహదారిలోని కల్వర్టు భారీ వర్షానికి కొట్టుకుపోవడంతో రాకపోకలు ఆగిపోయాయి. ద్విచక్ర వాహనాలు కూడా గ్రామం నుంచి బయటకు వెళ్లడానికి వీలు లేకుండా వర్షపునీరు పొంగిపొర్లాయి. రాయదుర్గం మండల కన్వీనర్ హనుమంతు సొంత నిధులతో కల్వర్టుపై మట్టి వేయించారు

ఎల్లలు దాటిన సంప్రదాయం


బొమ్మల కొలువుతో రూపాశైలజ, బాలాజి దంపతులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: అమెరికాలోనూ మన తెలుగు వారు దసరా నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు. ఉరవకొండకు చెందిన జీకే బాలాజి సాఫ్ట్‌వేర్ ఇంజినీరు. ఆయన కుటుంబం అమెరికాలోని బోస్టన్‌లో స్థిరపడింది. ఆయన భార్య రూపాశైలజ, కుటుంబ సభ్యులు దసరా వేడుకల్లో భాగంగా బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మికత, వివిధ సందేశాలను పంచేలా బొమ్మలు ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు పూజిస్తూ భక్తిభావాన్ని చాటుతూ దేశ సంప్రదాయాన్ని ప్రదర్శిస్తున్నారు.

కార్డుదారులకు నిత్యావసరాల పంపిణీ

ఈనాడు కథనానికి స్పందన

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని హులికల్లులో వైకాపా డీలరు అక్కాసు కారణంగా నిత్యావసర సరుకులు కార్డుదారులకు అందలేకపోయాయి. దీనిపై శుక్రవారం 'వైకాపా డీలరు అక్కాసు - ఈ-పాస్ యంత్రం పని చేయకుండా గీతలు' అనే శీర్షికన 'ఈనాడు'లో కథనం వెలువడింది. స్పందించిన తహసీల్దారు భాస్కర్, పౌరసరఫరాల ఉప తహసీల్దారు దుర్గాప్రసాద్‌లు పాత డీలరు నుంచి తూనిక యంత్రాన్ని కొత్త డీలరుకు అప్పగించారు. వేలిముద్ర వేసే ఈ-పాస్ యంత్రాన్ని మరమ్మతు చేయించారు. సర్పంచి చిత్తయ్య, డీలర్ కృష్ణల ఆధ్వర్యంలో కార్డుదారులకు నిత్యావసరాలు అందజేశారు.

తల్లీబిడ్డలు తప్పిపోయారంటూ ఫిర్యాదు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ముగ్గురు పిల్లలతో కలిసి తల్లి కనిపించడం లేదంటూ కళ్యాణదుర్గం పట్టణ పోలీసుస్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన లక్ష్మీదేవి, శ్రీనివాసులు కుమార్తె గాయత్రీని కర్ణాటకలోని చిత్రదుర్గం జిల్లా పరుశురాంపురానికి చెందిన గంగాధరకు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పుట్టింటికి వచ్చిన తమ కుమార్తె పిల్లలతో కలిసి సెప్టెంబరు 25న పరుశురాంపురం వెళ్తానని చెప్పి కళ్యాణదుర్గంలో ఆర్టీసీ బస్సు ఎక్కిందన్నారు. పరుశురాంపురం వెళ్లలేదని, పలుచోట్ల గాలించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. తల్లి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి



చండీహోమం నిర్వహిస్తున్న పండితులు, ఉభయదారులు

భక్తిశ్రద్ధలతో చండీహోమం

యాడికి, న్యూస్‌టుడే: యాడికి పట్టణంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో శుక్రవారం చండీహోమం వైభవంగా నిర్వహించారు. శరన్నవరాత్రుల్లో భాగంగా తొమ్మిదో రోజు అమ్మవారు చండీకాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. వేద పండితులు అభిషేకాలు, ప్రత్యేక పూజలను ఉభయదారుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

అంజన్న సన్నిధిలో కరీంనగర్ జిల్లా న్యాయమూర్తి

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే : కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి వారిని తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా న్యాయమూర్తి దంపతులు ప్రతిమ, వెంకటసుబ్బారెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వారి పేరిట ప్రత్యేక అర్చనలు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



తీర్థప్రసాదాలను అందజేస్తున్న ఆలయ అధికారులు

దసరా పండగ కోలాహలం

తాడిపత్రి, న్యూస్‌టుడే : గుంతకల్లు, తాడిపత్రిల, శింగనమల నియోజకవర్గాల్లో పండగ సందడి నెలకొంది. దసరా పండగను పురస్కరించుని శుక్రవారం తాడిపత్రి పట్టణం, పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున పూజా సామగ్రి, ఇతరత్రా పండగ సరకును కొనుగోలు చేసేందుకు కూరగాయల మార్కెట్‌కు రావడంతో రద్దీ నెలకొంది. గుంతకల్లులో పట్టణ, గ్రామీణ ప్రజలు తరలి వచ్చి పండగకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేశారు. బంతిపూలుకు గిరాకీ పెరిగింది. ఎన్టీఆర్ సర్కిల్, కూరగాయల మార్కెట్, ఆర్టీసీ బస్టాండు ఏరియా రహదారుల్లో పండగ రద్దీ కనిపంచడంతో రోడ్లు కిక్కిరిసిపోయాయి.



గుంతకల్లులోని ఎన్టీఆర్ సర్కిల్‌లో బంతిపూలు, మామిడి ఆకుల విక్రయాలు



తాడిపత్రి: కూరగాయల మార్కెట్ ఎదురుగా కొనుగోలుదారుల సందడి

ప్రమాద ఘంటికలు



పత్తికొండ రోడ్డులో వంతెన వద్ద కూలేందుకు సిద్ధంగా ఉన్న సేఫ్టీగార్డు



కూలేందుకు సిద్ధంగా కోర్టు సముదాయ బోర్డు స్తంభాలు



పాతహైవేలో ప్రమాదకరంగా గుంత

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలో పలు ప్రాంతాల్లో ప్రమాదకరంగా స్తంభాలు, గుంతలు ఉన్నాయి. రాత్రి సమయాల్లో ప్రజలు గుంతల్లో పడుతున్నారు. పత్తికొండ రోడ్డులో రైల్వే వంతెన వద్ద సేఫ్టీగార్డు ఇనుప స్తంభాన్ని ఓ వాహనం ఢీకొనడంతో కూలేందుకు సిద్ధంగా ఉంది. ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

● కోర్టులకు వెళ్లేదారిలో కోర్టు సముదాయం పేరుతో బోర్డును ఏర్పాటు చేశారు. ఆ బోర్డు దిమ్మెలు పడిపోయే స్థితిలో ఉన్నాయి. దిమ్మెలు కిందకు ఒరిగాయి. రెవెన్యూ, వ్యవసాయ, జైలు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంతోపాటు కొత్తూరు వెళ్లే ప్రజలు దిమ్మెలు కూలే పరిస్థితిలో ఉండటంతో భయంభయంగా రాకపోకలు సాగిస్తున్నారు. పాతదిమ్మెలను తొలగించి కొత్త వాటిని నిర్మించాలని వారు కోరుతున్నారు.

● పాతహైవేలో పెట్రోలు బంకు సమీపంలో గుంత తవ్వారు. రోడ్డుకు ఆనుకునే ఉండటంతో ప్రమాదకరంగా ఉంది. రాత్రి సమయాల్లో వాహనాలు గుంతలో ఇరుక్కుపోతున్నాయి. గేట్‌వాల్వ్‌పై ఇనుప కడ్డీలతో మూసివేయాలని ప్రజలు పురపాలిక అధికారులను కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM to 1 PM)
గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 99897 94244

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే

సమస్య : గుంతకల్లులోని 1వ వార్డు నాయీ బ్రాహ్మణ కాలనీలోని కల్యాణ మండపం సమీపంలో కాలువలు శుభ్రం చేయడం లేదు.
- వెంకటేశులు, స్థానికుడు

సమాధానం: సమస్య పరిష్కరిస్తాం. **- పవన్, మేస్త్రీ, 3వ శానిటేషన్ డివిజన్**

శింగనమల, న్యూస్‌టుడే

సమస్య : ఆకులేడు గ్రామంలో తాగునీటి కుళాయిల వద్ద మురుగు పేరుకు పోయింది.
- శ్రీనివాసులు, ఆకులేడు

సమస్య : నిదనవాడ గ్రామంలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. **- శ్రీనివాసులు**

సమాధానం: రెండు సమస్యలను పరిష్కరిస్తాం. **- నిర్మలకుమారి, ఎంపీడీవో**



రతన్‌టాటాకు నివాళి అర్పిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

రతన్ టాటా.. సేవాతత్పరుడు

తాడిపత్రి, న్యూస్‌టుడే: వ్యాపార వేత్త రతన్‌టాటా ఎంతో మంది నిరుపేదలకు సేవలందించిన గొప్ప వ్యక్తి అని భాజపా లీగల్‌సెల్ రాష్ట్రకన్వీనర్ పీవీ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రతన్‌టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రతన్ టాటా వ్యాపారాన్ని చిన్నస్థాయి కష్టపడి అభివృద్ధి చేసుకుని అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

చీనీ చెట్ల పరిశీలన

గార్లదిన్నె, న్యూస్‌టుడే: పెనకచెర్ల కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రభాకరరెడ్డి చీనీ పంట గురువారం అగ్నిప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. పంటను ఉద్యానశాఖ అధికారి కృపకాంత్ పరిశీలించి పంటనష్టం అంచనాలను ఉన్నతస్థాయి అధికారులకు పంపించారు. బాధిత రైతు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టనున్నట్లు ఎస్సై గౌస్‌బాషా తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

పామిడి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఆంధ్రప్రదేశ్ నోటిఫికేషన్‌లో భాగంగా పామిడిలోని కేజీబీవీ పాఠశాలలో ఆరు ఖాళీల దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ జయనాయక్ పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీలోపు స్థానిక ఎంఆర్సీ కార్యాలయంలో నోటిఫికేషన్‌లోని 3వ రకం హెడ్‌కుక్-1, స్వీపర్-1, 4వ రకం కేటగిరీలో హెడ్‌కుక్-1, అసిస్టెంట్ కుక్-2, చౌకీదార్-1 పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ తెలిపారు.

నిత్యావసర సరకుల పంపిణీ

యాడికి, న్యూస్‌టుడే: యాడికిలోని కమలపాడు రోడ్డులో ఉన్న ఆగాపే వృద్ధాశ్రమానికి ఓ దాత నిత్యావసర సరకులను శుక్రవారం అందజేశారు. ఆశ్రమంలో వృద్ధులను చేయూత అందించాలన్న ఉద్దేశంతో నెలకు సరిపడా నిత్యావసర సరకులను స్థానిక ప్రైవేటు వైద్యుడు మద్దిలేటి ఆశ్రమ నిర్వాహకుడు ప్రసాద్‌కు అందించారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బన్నులను ఇవ్వడంతో పాటు అన్నదానం చేశారు. దాత కుటుంబ సభ్యులు దేశికా, వైద్యురాలు మాధురి, మానస, మధుసూదన్, మనోహర్ పాల్గొన్నారు.

జగజ్జననీ నమోనమః




యాడికిలో చండీకాదేవి



తాడిపత్రి: బుగ్గరామలింగేశ్వరిస్వామి ఆలయంలో రాజరాజేశ్వరీదేవిగా



గుంతకల్లు పట్టణం: మధుర మీనాక్షి దేవి



పెద్దపప్పూరులో ప్రత్యేక అలంకరణలో చౌడేశ్వరీదేవి



కల్లూరులో కంచి కామాక్షి దేవి



పామిడిలో నారాయణీదేవిగా



సిద్ధరాంపురం: పూజల్లో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, తదితరులు

దసరా శరవన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శింగనమల, గుంతకల్లు, తాడిపత్రి నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో శుక్రవారం అమ్మవార్లను చండికా దేవిగా అలంకరించారు. ఆలయాల వద్ద చండికా హోమాలను నిర్వహించారు. భక్తులు విశేషంగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. **- న్యూస్‌టుడే బృందం**



బుక్కరాయసముద్రం: చెరువు కట్టపై కొల్లాపురమ్మ



తాడిపత్రిలో.. భవానీ దేవిగా



గజరాంపల్లిలో మహిషాసురమర్దిని



పామిడిలో రాజారాజేశ్వరీ



పెద్దవడుగూరులో చౌడేశ్వరిదేవి



శింగనమలలో ప్రత్యేక పూజలు అందుకున్న అమ్మవారు



గుంతకల్లు : మస్తాన్‌పేట మారెమ్మ ఆలయంలో



పాతగుంతకల్లు : వీరనాగమ్మ ఆలయంలో

పేదల సేవలో ఉపాధ్యాయ సంఘాలు

తాడిపత్రి : తాడిపత్రిలోని నిరుపేదలకు ఉద్యోగ ఉపాధ్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు గుర్రప్ప మాట్లాడుతూ దసరా పండగను సంతోషంగా జరుపుకోవాలని పట్టణంలోని 20 మంది పేదలకు ఒక్కొక్కరికి రూ.1000లు విలువ చేసే సరకుల కిట్లను అందించినట్లు తెలిపారు. సభ్యులు శ్రీహరి, శంకర్, కరుణాకర్‌రావు, నాగభూషణ్‌రావు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలపై అభ్యంతరం

తాడిపత్రి, న్యూస్‌టుడే: జాతీయ రహదారులు, పాఠశాలలు సమీపంలో కొత్తగా వచ్చే మద్యం దుకాణాలు ఏర్పాటు వద్దని రైతు సంఘం మండల కార్యదర్శి రాజారామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన ఎక్సైజ్ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రిలోని బస్టాండు కూడలి నుంచి నంద్యాల రోడ్డు ఇటీవల 544డీ జాతీయ రహదారి పరిధిలోకి వచ్చిందని, ఆ దారి పక్కలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయకూడదన్నారు.

మహారాజశ్రీ గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.216/2022

Between:
బండి నూర్ బాష ... వాది
And
1) ఎం.రాముడు 2) శ్రీమతి ఎం.సరోజమ్మ.
..... ప్రతివాదులు

To: 1) ఎం.రావుడు, తండ్రి ఎం.లింగన్న, ఇ.నెం.22/30, పోతప్ప కాలనీ, పాతగుంతకల్లు, గుంతకల్లు. అనంతపురము జిల్లా.
2) శ్రీమతి ఎం.సరోజమ్మ, భర్త ఎం.రాముడు, ఇ.నెం.22/30, పోతప్ప కాలనీ, పాతగుంతకల్లు, గుంతకల్లు, అనంతపురము జిల్లా.

ప్రతివాదులకు దావా సమను

పై దావాను వాది దావాలో కనపరచిన ప్రామిసరీ నోటు బాకీని రాబట్టుకొనుటకుగాను దాఖలు చేసియున్నాడు. పై దావా మీ యొక్క హాజరు కొరకు వాయిదా 29-10-2024 తేదిన వేయబడినది. కావున మీకేమైనా ఆక్షేపణలున్న యెడల పై తేదిన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు స్వతహాగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై తెలుపుకొనవచ్చును. లేని యెడల దావా మీ పరోక్షమందు తీర్మానము చేయబడును.
(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

వాయిదా: 29-10-2024
ఎస్.ఇదురు వలి, వాది తరపు వకీలు, గుంతకల్లు సెల్: 9948114369

మహారాజశ్రీ గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.363/2022 IN O.S.No.216/2022

Between:
బండి నూర్‌బాష ... వాది/ అర్జీదారుడు
And
1) ఎం.రాముడు 2) శ్రీమతి ఎం.సరోజమ్మ.
..... ప్రతివాదులు

To: 2) శ్రీమతి ఎం.సరోజమ్మ భర్త ఎం.రాముడు, ఇ.నెం.22/30, పోతప్ప కాలనీ, పాతగుంతకల్లు, గుంతకల్లు, అనంతపురము జిల్లా

2వ ప్రతివాదికి నోటీసు

పై అర్జీని వాది/ అర్జీదారుడు అర్జీలో కనపరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని తీర్పుకు ముందు జప్తుకుగాను దాఖలు చేసియున్నాడు. పై అర్జీలో మీ యొక్క హాజరు కొరకు వాయిదా 29-10-2024 తేదిన వేయబడినది. కావున మీకేమైనా ఆక్షేపణలున్న యెడల పై తేదిన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు స్వతహాగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై తెలుపుకొనవచ్చును. లేని యెడల అర్జీ మీ పరోక్షమందు తీర్మానము చేయబడును.
(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

వాయిదా: 29-10-2024
ఎస్.ఇదురు వలి, వాది తరపు వకీలు, గుంతకల్లు సెల్: 9948114369

గుంతకు నాలుగేళ్లు



వెస్టు నరసాపురం వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంత

శింగనమల, న్యూస్‌టుడే : శింగనమల మండలం వెస్టునరసాపురం గ్రామనడి రోడ్డు పై గుంత పడింది. పాఠశాల పక్కనే రోడ్డు వెడల్పుగా గుంత పడిలోతుగా మారుతోంది. నిత్యం వందల వాహనాలు తిరిగే ఈ రోడ్డుపై పడిన గుంత ప్రయాణికుల ప్రాణం మీదకు తెస్తోంది. ఇక్కడికి వస్తేనే వాహనాన్ని అదుపు చేసుకొని గుంతలోకి దిగి వెళ్లాల్సిందే. నాలుగేళ్లుగా సమస్య ఉన్నా ఎవరికీ పట్టడం లేదు. ద్విచక్ర వాహనాలు, ఆటోల ప్రయాణికులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ జేఈ కావ్యను వివరణ కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలించి గుంత పూడ్చి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు.

చెత్త వేశారంటే చర్యలు తప్పవు

తాడిపత్రి, న్యూస్‌టుడే : ఎక్కడ పడితే అక్కడ చెత్తను పడేస్తే చర్యలు తప్పవని మున్సిపల్ అధికారులు హెచ్చరిస్తూ తాడిపత్రిలో పలుచోట్ల బోర్డులు ఏర్పాటు చేశారు. సిమెంట్ ఇటుకల వ్యర్థాలు, చెత్త, మార్కెట్ యార్డులోని వ్యర్థాలను రహదారుల పక్కన, ఖాళీ ప్రదేశాల్లో వదులుతున్నారని, దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతున్నాయని మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ తెలిపారు. వీటిని అరికట్టేందుకు పెన్నానది బైపాస్, పుట్లూరు రోడ్డు, యల్లనూరు రోడ్డు పలు చోట్ల చెత్త వేసిన వాహనాలను స్వాధీనం చేసుకుంటామని బోర్డులు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా సంబంధిత వ్యక్తులపై కూడా కేసులు నమోదు పెడతామని ఆయన ప్రజలకు సూచించారు.



పెన్నానది బైపాస్ వద్ద పురపాలక అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు

రక్షణ గోడ లేక చింత

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: యర్రగుంట్ల గ్రామం వద్ద హెచ్ఎల్సీ ఉప కాలువపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా ఉంది. నిత్యం పెనకచెర్ల డ్యామ్, కమలాపురం కొట్టాలపల్లి, కొప్పలకొండ గ్రామాలకు వెళ్లాలంటే ఈ వంతెనపై రాకపోకలు సాగించాల్సిందే. వంతెనకు రక్షణ గోడలు లేకపోవడంతో ఏ మాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా కాలువలోకి వాహనం పడి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఉన్నతాధికారులు స్పందించి వంతెనకు రక్షణ దిమ్మెలు నిర్మించాలని వాహన చోదకులు కోరుతున్నారు.



రక్షణ గోడ లేని వంతెన మార్గం

'నాకేదైనా జరిగితే ఎస్పీ, తాడిపత్రి ఎమ్మెల్యేదే బాధ్యత'

అనంతపురం (రాణినగర్), న్యూస్‌టుడే: తనకు గానీ తన కుటుంబానికి ఏమైనా జరిగితే అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్, తాడిపత్రి ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ బాధ్యత వహించాలని, తనకు ప్రాణహాని ఉందని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం అనంతపురంలో విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో రాజకీయాల్లో ప్రత్యర్థులు రాజకీయాలుగానే చూసేవారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిరోజూ దాడులు జరుగుతున్నాయన్నారు. తాడిపత్రిలో ప్రైవేటు సైన్యాన్ని పెట్టుకొని దాడులు చేస్తున్నారన్నారు. పోలీసులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎస్పీని తాడిపత్రికి పోవాలని ఎన్నిసార్లు అడిగినా శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందంటున్నారని, తన కుటుంబ సభ్యుల మీద దాడి జరిగితే ఎస్పీనే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

అక్రమ కేసులు పెట్టారనడం హాస్యాస్పదం

తాడిపత్రి, న్యూస్‌టుడే: అధికారులు అక్రమంగా కేసులు పెట్టిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందని తాడిపత్రి మున్సిపల్ తెదేపా కౌన్సిలర్ మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం జేసీ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దారెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ప్రబోదానంద ఘర్షణలను అడ్డం పెట్టుకుని వందలాది మంది అమాయకులపై కేసులు పెట్టించి జైళ్లకు పంపలేదా? అని ప్రశ్నించారు. తెదేపా నాయకుల ఇళ్ల వద్ద దాడి చేసి వారిపైనే కేసులు పెట్టారన్నారు.

ఇంటింటికీ తపాలా సేవలు

శింగనమల, న్యూస్‌టుడే : తపాలా సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆ శాఖ పోస్టుమాస్టర్ పవన్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక తపాలా శాఖ కార్యాలయం ఆధ్వర్యంలో ఆ శాఖ పథకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనంలోకి మనం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో వివిధ పథకాలున్నాయన్నారు. బాలికలు, మహిళలు, సుకన్య, పొదుపు పథకాలను తపాలా శాఖ ద్వారా పొందాలన్నారు. ఈకార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న తపాలా ఉద్యోగులు

క్రీడాకారుల తయారీ కేంద్రం

● రైల్వే మైదానంలో ప్రత్యేక శిక్షణ శిబిరాలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు పరిమితం కాకుండా ఏడాది పొడవునా రైల్వే క్రీడా మైదానంలో శిబిరాలు జరుగుతుంటాయి. ఉదయం, సాయంత్రం యువత, బాలలతో కళకళలాడుతుంటుంది. ఉచితంగానే శిబిరాలు కొనసాగుతుండటం విశేషం. పట్టణంలోని పిల్లలను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో శిబిరాలు సాగుతున్నాయి.

ఫుట్‌బాల్‌లో పిల్లలకు తర్ఫీదు

యువకులతో పాటు బాలబాలికలు 90 మంది వరకు రోజూ రైల్వే క్రీడా మైదానానికి వచ్చి ఫుట్‌బాల్‌లో శిక్షణ పొందుతున్నారు. రైల్వే విశ్రాంత ఉద్యోగి, ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులుతో పాటు శేఖర్, మారుతి శిక్షణ ఇస్తున్నారు. ఉదయం, సాయంత్రం శిక్షణ ఉంటోంది. వీరు ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేశారు. మరికొందర్ని ఆదిశగా సిద్ధం చేస్తున్నారు. ఆటపై తమకున్న అనుభవాన్ని పంచుతున్నారు. తద్వారా పిల్లలు మైదానంలో చురుగ్గా దూసుకెళ్తున్నారు.

భవిష్యత్తు తరాల క్రికెటర్లు

క్రికెట్‌కు సంబంధించి రంజీ క్రీడాకారుడు గులాంఖాదీర్ ఆర్టీటీ సాయంతో ప్రత్యేక క్రికెట్ పిచ్‌ను తయారు చేయించారు. క్రీడాకారులకు రోజూ శిక్షకులు షోయబ్, నజీర్ శిక్షణ ఇస్తున్నారు. బాలబాలికలు 60 మంది వరకు రోజూ హాజరవుతున్నారు. క్రికెట్‌తో పాటు వ్యాయామ శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. జిల్లాలో క్రికెట్ పోటీలు జరిగేసమయంలో వారిని పోటీల్లో పాల్గొనేవిధంగా చూస్తున్నారు. బాలబాలికలను జాతీయ స్థాయి క్రీడాకారులుగా మార్చడానికి తమవంతు కృషి చేస్తున్నామని గులాంఖదీర్ చెబుతున్నారు.



ఫుట్‌బాల్‌లో శిక్షణ పొందుతున్న బాలురు

స్కేటింగ్‌లో బాలబాలికల దూకుడు

రైల్వే ఉద్యోగి సుబాంజీ బాలబాలికలకు స్కేటింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు. ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. నాలుగు నుంచి పదేళ్ల వయసున్న బాలబాలికలు 70 మంది వరకు రోజూ క్రీడామైదానం చివరిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికలో శిక్షణ పొందుతున్నారు. అవసరమైన సౌకర్యాలను రైల్వే అధికారులు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం పిల్లలు స్కేటింగ్‌లో అద్భుతంగా రాణిస్తున్నారని, త్వరలో ప్రపంచరికార్డును నెలకొల్పే దిశగా సాధన చేస్తున్నారని ఇక్కడి శిక్షకుడు చెబుతున్నారు.

అధిక ధరలకు వంటనూనెల విక్రయం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : వంటనూనె ధరలు అమాంతం పెరగడంతో పండగపూట వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేద, మధ్యతరగతి వర్గాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వంటనూనె ధరలు అదుపు చేయడానికి పౌరసరఫరాల శాఖ నిర్ణయించిన ధరలకే విక్రయించాలని దుకాణదారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. బుక్కరాయసముద్రం పంచాయతీలో వంటనూనెను విక్రయిస్తున్న ఓ నూనె మిల్లు వ్యాపారులు అధిక ధరలు విక్రయిస్తూ ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికను బయట ఏర్పాటు చేసి, మిల్లు లోపల మరో ధరల పట్టికను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం పామాయిల్ రూ.118 విక్రయించాలని ఆదేశాలిచ్చింది. మిల్లు యజమాని రూ.135కి విక్రయిస్తున్నారు. ప్రజలు ఇదేమిటని ప్రశ్నిస్తే ఇష్టముంటే తీసుకోండి లేకుంటే లేదని నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని వినియోగదారులు ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు అధిక ధరలకు వంటనూనె విక్రయిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, వినియోగదారులు కోరుతున్నారు.



నామమాత్రానికి ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధరల పట్టిక

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

'నియామకాల్లో బహుజనులకు స్థానం కల్పించాలి'

ఎస్కేయూ: విశ్వవిద్యాలయాల నియామకాల్లో బహుజనులకు పెద్దపీట వేయాలని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హెచ్.రామచంద్ర విజ్ఞప్తి చేశారు. ఆ సంఘం కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమలో అన్ని విశ్వవిద్యాలయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారికి ఉపకులపతులు, రెక్టార్, రిజిస్ట్రార్ పోస్టులు ఇవ్వాలన్నారు. వర్సిటీలను పటిష్టం చేయడానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలన్నారు. విద్యార్థుల ప్రవేశాలు లేకపోవడంతో విశ్వవిద్యాలయాలు వెలవెల బోతున్నాయి. పీజీ ప్రవేశాలకు ఉమ్మడి పరీక్షల విధానం రద్దు చేసి, విశ్వవిద్యాలయాల్లోనే అడ్మిషన్లు నిర్వహించాలన్నారు. సహాయాచార్యుల భర్తీకి గత ప్రభుత్వం జారీ చేసిన ప్రకటన లోపభూయిష్టంగా ఉందన్నారు.

నేడు, రేపు శిల్పారామంలో సాంస్కృతిక ప్రదర్శనలు

లెక్చరర్స్‌కాలనీ, న్యూస్‌టుడే: దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని సంస్కృతీ సంప్రదాయాల సమాహారమైన శిల్పారామంలో శని, ఆదివారాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏఓ కృష్ణప్రసాద్ తెలిపారు. శనివారం సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటలకు లలిత నాట్య కళానికేతన్ ఆధ్వర్యంలో భరతనాట్యం, జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఆదివారం సాయంత్రం అనంతనాగ్ సంగీత్ స్వర్ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో పాత, కొత్త పాటల సంగీత విభావరి నిర్వహిస్తామన్నారు. అనంతపురం నగరం, గ్రామీణ పర్యాటకులు హాజరై ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కార్మికులకు దుస్తుల వితరణ

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: దసరా పండగను పురస్కరించుకుని నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. భాజపా యువమోర్చా ఆధ్వర్యంలో నగరంలోని వివిధ డివిజన్లలో పనిచేస్తున్న కార్మికులకు వంద మందికి చీరలు, పంపిణీ చేశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, పార్లమెంటు ఇన్‌ఛార్జి లలిత్‌కుమార్ హాజరై వారికి దుస్తులు అందజేశారు.

రాప్తాడు: రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి పంచాయతీలో పని చేస్తున్న 25 మంది పారిశుద్ధ్య కార్మికులకు దసరా పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం రాప్తాడు మండల తెదేపా ఇన్‌ఛార్జి ధర్మవరపు మురళి చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు.

అనంత నగరపాలక: 38వ డివిజన్‌లో మేయర్ వసీం దుస్తులను పంపిణీ చేశారు. నగరం శుభ్రత, ఆరోగ్యం కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి అన్నారు. 16వ డివిజన్‌లో వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు.

టెండర్లు ఆహ్వానం	పాల్గొన్న గుత్తేదారులు	పని విలువ	రివర్స్ టెండర్‌తో పని దక్కిం చుకున్నది	నిబంధన ఏం చెబుతోంది	ఈఎన్‌సీకి పంపినది
12.07.2024	ఇద్దరు	రూ.2.20 కోట్లు	రూ.1.70 కోట్లు	రూ.కోటి దాటితే ఈఎన్‌సీ, కౌన్సిల్ అనుమతి	9.08.2024

అధికారుల నిర్లక్ష్యం.. గుత్తేదారు అత్యుత్సాహం!

నగరపాలక అనుమతులు లేకుండానే పనుల ప్రారంభం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: రూ.2.20 కోట్ల పనులను చేపట్టేందుకు నగరపాలక నుంచి అనుమతులు రాక ముందే గుత్తేదారు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఏకంగా పనులు ప్రారంభించడంపై దుమారం రేగుతోంది. రాంనగర్ శివారు నీరు-ప్రగతి ఉద్యానవనం రోడ్డు నిర్మాణానికి ఎన్‌క్యాప్ (జాతీయ స్వచ్ఛత గాలి) పథకం ద్వారా నిధులు మంజూరు అయ్యాయి. ఇందుకు సంబంధించిన టెండర్లు మూడు నెలల క్రితం పిలిచారు. ఇంజినీర్ల బదిలీలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ పనులకు ఇంకా అనుమతులు రావాల్సి ఉంది.

● నగరపాలక నిబంధనల ప్రకారం కోటి రూపాయలు దాటిన అనంతరం ప్రతి పనికి తాడేపల్లిలోని చీఫ్ ఇంజినీర్ ఆమోదం తప్పనిసరి. రూ.2.20 కోట్లు విలువ చేసే పనిని గుత్తేదారు సంస్థ 0.05 శాతం తక్కువ మొత్తానికి రూ.1.70 కోట్లకు టెండరు దాఖలు చేశారు. నగరపాలక ఇంజినీరింగ్ విభాగం చీఫ్ ఇంజినీరు అనుమతి కోరుతూ



రాంనగర్ శివారు నీరు-ప్రగతి ఉద్యానవనానికి వెళ్లే మార్గంలో అనుమతి ఇవ్వకముందే తవ్వుతున్న రోడ్డు

లేఖ పంపారు. ఆయన అనుమతి ఇస్తూ నెల రోజుల క్రితమే నగరపాలకకు పంపారు. ఎంపికైన గుత్తేదారుకు పనిని అప్పగిస్తున్నట్లు నగరపాలక కౌన్సిల్ ఆమోదిస్తే ఇంజినీరింగ్ విభాగం అధికారులు పని వివరాలు తెలియజేసి వర్కు ఆర్డరు ఇస్తూ అగ్రిమెంటు చేసుకోవాల్సి ఉంటుంది.

● గత నెలలో నగరపాలక ఇంజినీరింగ్ బదిలీలు సాగాయి. ఈ క్రమంలో కొత్తగా వచ్చే ఇంజినీర్లే బాధ్యత తీసుకుంటారనే ఉద్దేశంతో జాప్యం చేశారు. బదిలీల అనంతరం ఇటీవలే ఎస్ఈ, ఈఈలు కొత్తవారు బాధ్యతలు స్వీకరించారు. ఈలోగా ఏవిధమైన అనుమతులు ఇవ్వకుండానే బుధవారం సంబంధిత గుత్తేదారు పని హడావుడిగా ప్రారంభించారు.

● 80 అడుగుల రోడ్డు మధ్యలో డివైడరు వేయడానికి తవ్వారు. గుత్తేదారు టెండరు దక్కించుకున్నా ఇంజినీరింగ్ అధికారులు కొలతలు వేయడం, పని అప్పగించడానికి అగ్రిమెంటు ఇవన్నీ చేయకుండానే చేపట్టడం నిబంధనలకు విరుద్ధం.

● కమిషనరు నాగరాజును వివరణ కోరగా వర్కు ఆర్డర్, కౌన్సిల్ ఆమోదం లేకుండా పని చేయకూడదని, పని అప్పగిస్తున్నట్లు గురువారం మేయర్‌తోపాటు తాను సంతకం చేశామని, ఇంజినీరింగ్ విభాగం వర్కు ఆర్డర్ ఉత్తర్వులు ఇస్తుందని వివరించారు.

కౌన్సిల్ ఆమోదం పొంది పని చేసుకోవాలని అనుమతులు ఇచ్చింది	ఆమోదం, వర్కు ఆర్డరు	పని ప్రారంభించింది
12.9.2024	లేవు	9.10.2024

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM to 1 PM)
అనంత నగరపాలక: 8008573011, రూరల్: 8008573010, రుద్రంపేట: 9989195979, ఎస్కేయూ: 8008573005, రాప్తాడు: 6304766286, ఆత్మకూరు: 7995067003

సమస్య : రామచంద్రనగర్ పవిత్ర హైపర్ మార్ట్ వద్ద మురుగు కాలువ అస్తవ్యస్తంగా పారుతోంది. కాలువ మరమ్మతుకు చేరింది. తీవ్ర దుర్వాసన వస్తోంది. కాలువను శుభ్రం చేయండి. **- లలిత, స్థానికురాలు**

సమాధానం : వెంటనే శుభ్రం చేయిస్తాం. దుర్వాసన లేకుండా బ్లీచింగ్ చల్లిస్తాం. **- విష్ణుమూర్తి, ఎంహెచ్ఓ నగరపాలక**

- న్యూస్‌టుడే : కమలానగర్

'నాకేదైనా జరిగితే ఎస్పీ, తాడిపత్రి ఎమ్మెల్యేదే బాధ్యత'

అనంతపురం (రాణినగర్): తనకు గానీ తన కుటుంబానికి ఏమైనా జరిగితే అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్, తాడిపత్రి ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ బాధ్యత వహించాలని, తనకు ప్రాణహాని ఉందని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం అనంతపురంలో విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో రాజకీయాల్లో ప్రత్యర్థులు రాజకీయాలుగానే చూసేవారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిరోజూ దాడులు జరుగుతున్నాయన్నారు. తాడిపత్రిలో ప్రైవేటు సైన్యాన్ని పెట్టుకొని దాడులు చేస్తున్నారన్నారు. పోలీసులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎస్పీని తాడిపత్రికి పోవాలని ఎన్నిసార్లు అడిగినా శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందంటున్నారని, తన కుటుంబ సభ్యుల మీద దాడి జరిగితే ఎస్పీనే బాధ్యత వహించాలని హెచ్చరించారు.



గుంతలను పూడుస్తున్న తెదేపా నాయకులు మనోహర్‌నాయుడు

గుంతలు పూడ్చిన తెదేపా నాయకులు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : దసరా ఉత్సవాల్లో భాగంగా హౌసింగ్‌బోర్డులోని వెంకటేశ్వరస్వామికి ఉత్సవాల్లో భాగంగా 12 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వీధుల్లో స్వామివారిని ఊరేగించనున్నారు. ఆలయం నుంచి రామ్ నరేష్ ఫంక్షన్ హాలు వరకు రోడ్డుపై గుంతలు పడి అధ్వానంగా ఉంది. దేవుడి ఊరేగింపు సమయంలో భక్తులు ఇబ్బందులు పడ్డారు. రోడ్డుపై గుంతలు పూడ్చాలని ఆలయ నిర్వాహకులు తెదేపా నాయకులు మనోహర్ నాయుడును కోరగా శుక్రవారం సొంత నిధులతో రూ.20 వేలు ఖర్చు గుంతలను పూడ్చినట్లు తెలిపారు. నాయకులు రంగనాయకులు, కిష్టప్ప, నాగేంద్ర, రాజు, హుసేన్, సీతయ్య, విశ్వనాథ్, ఆది, శేషయ్య పాల్గొన్నారు.



ఆత్మకూరు: మహిషాసుర మర్దినిగా పంపనూరు పార్వతీదేవి



పాతూరు కన్యకాపరమేశ్వరి దేవికి వజ్రాల చీర అలంకారం



ఉమానగర్ యల్లమ్మ ఆలయంలో..



శారదానగర్‌లో



ఐదోరోడ్డులో మహిషాసుర మర్దిని అలంకారం



సూర్యనగర్‌లో మహా లక్ష్మీదేవి అలంకారం

జగన్మాతకు జేజేలు

అఖిల జగాలకు అమ్మవు నీవే అంటూ జగన్మాత నామదేయంతో ఆలయాల్లో భక్తులు పులకించున్నారు. నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం తొమ్మిదో రోజు కావడంతో నవమి నాడు జగజ్జననికి పలు రకాల హోమాలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించారు. అనంతపురం నగరంలోని పాతూరు, కొత్తూరు, శివకోటి ఆలయాలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. పలు ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్సవ విగ్రహాల ఊరేగింపులతో భక్తులు తన్మయం చెందారు. విజయదశమి నాడు విజయాలు చేకూరాలని ప్రార్థించారు. - న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం



తపోవనంలో..



శివాలయోగి ఆశ్రమంలో..



శివకోటి శ్రీపీఠంలో చండీహోమం



రాప్తాడు: చిన్మయనగర్ ఇందిరమ్మ కాలనీలో



నృత్యం చేస్తున్న హారిత



జ్ఞాపికలతో చిన్నారులు

శ్రీవారి పాదాల చెంత అనంత నృత్య సౌరభం

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తితిదేలో శ్రీవారి పాదాల చెంత అనంత నృత్య సౌరభం ఓలలాడించింది. అరవింద నృత్య శిక్షణాలయం శిక్షకులు సురేష్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన పలువురు చిన్నారులు అన్నమయ్య కల్యాణ మండపంలో నృత్య నీరాజనం పేరుతో చేసిన ప్రదర్శన అబ్బురపరిచింది. - న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం

ప్రమాదకరంగా కల్వర్టు

రుద్రంపేట పంచాయతీ పరిధి ఆలమూరు రోడ్డు పెకేజీ చర్చి వెనుక వైపు ప్రధాన రహదారిలో నిర్మించిన కల్వర్టుకు రంధ్రం ఏర్పడటంతో వాహన రాకపోకలు జరుగుతున్నప్పుడు ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. పంచాయతీ అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, చోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రుద్రంపేట



నగరవాసులకు దసరా శుభాకాంక్షలు

అనంతపురం (కళ్యాణదుర్గం రోడ్డు) : చెడుపై మంచి విజయానికి సూచికగా జరుపుకొంటున్న దసరా పర్వదినం సందర్భంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు, నాయకులు, కార్యకర్తలకు, అధికారులకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

తెరపై ఈనాడు

కమలానగర్, న్యూస్‌టుడే : గంగ, త్రివేణి, నీలిమ : **వేట్టయన్,** గాయత్రి : **మ ర్టీన్,** గౌతమి : **జీబ్ర,** గౌరి, ఎస్వీ సినిమాక్స్, సుధా : **దేవర,** తరంగిణి : **విశ్వం,** తేజస్విని : **మా నాన్న సూపర్‌హీరో.**

బాలికలను చదివిద్దాం.. అన్ని రంగాల్లో ప్రోత్సహిద్దాం

అనంతపురం(శ్రీనివాస్‌నగర్),: సమాజం పురోగతి చెందాలంటే ఆడపిల్లల ఎదుగుదల ఎంతో కీలకం. అందుకే ప్రతి బాలికను చదివిద్దాం..ప్రోత్సహిద్దాం.. అని ఐసీడీఎస్ పీడీ బీఎన్ శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం ఐసీడీఎస్ జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. అంతకుముందు అనంత నగరంలో చైతన్య ప్రదర్శన జరిపారు. సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలన, బాలికల విద్యా ప్రాముఖ్యం.. వంటి అంశాలపై మాట్లాడారు. ప్రతి ఆడ బిడ్డ చదువుకోవాలి. అన్ని రంగాల్లోనూ ప్రోత్సాహించాలన్నారు అనంత అర్బన్, గ్రామీణం ప్రాజెక్టుల సీడీపీఓలు చల్లా లలిత, ధనలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి బాలికలకు మంచి చెడుల గురించి తల్లిదండ్రులే అవగాహన కల్పించాలన్నారు. అనంతరం బాల సదన్‌లో బిందు అనే అనాథ బాలిక పుట్టిన రోజు వేడుకలు జరిపారు.



బాలిక పుట్టిన రోజు వేడుక నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

అనంతపురం విద్య: బాలికలపై వివక్ష చూపకుండా వారి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని క్రిసెంట్ రెయిన్‌బోహోం డైరెక్టర్ సద్దాంబాషా పేర్కొన్నారు. ప్రపంచ బాలికా దినోత్సవం సందర్భంగా క్రిసెంట్ రెయిన్‌బోహోం ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీనగర్‌లోని భారత్‌మాత నగరపాలక పాఠశాల నుంచి కోవూర్‌నగర్, లక్ష్మీనగర్, రాంనగర్‌లో ర్యాలీ చేశారు.

ద్విచక్ర వాహనం ఢీ.. ఇద్దరికి గాయాలు

రాప్తాడు, న్యూస్‌టుడే : పంగల్ రోడ్డు నుంచి రాప్తాడుకు వెళ్లే దారిలో ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. మైనార్టీ కాలనీ వద్ద రోడ్డుపై వెళ్తున్న మతిస్థిమితం లేని వ్యక్తిని ఓ ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో అతను గాయపడ్డాడు. ఇతనితోపాటు ద్విచక్ర వాహనదారుడుకి తీవ్రగాయాలు కావడంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చోరీ కేసులో అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు

మదనపల్లె నేరవార్తలు : చోరీ కేసులో అంతర్‌రాష్ట్ర దొంగను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు మదనపల్లె రూరల్ సీఐ కళా వెంకటరమణ తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం కొత్తవారిపల్లె పంచాయతీ పూలవాండ్లపల్లెకు చెందిన రెడ్డి మోహన్ ఇంట్లో ఈ ఏడాది సెప్టెంబరు 26న గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 8 గ్రాముల బంగారు, రూ.17 వేల నగదు చోరీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. విచారణ ప్రారంభించి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. శుక్రవారం తట్టివారిపల్లె వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అతను అనంతపురం రూరల్ మన్నీల గ్రామానికి చెందిన జె.పుల్లనాయుడుగా గుర్తించారు. అతను ప్రస్తుతం తిరుపతిలోని తీర్థకట్ట వీధిలో ఉంటున్నాడని తెలిపారు. ఇతను మదనపల్లెలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలు చేశాడని, ఇతని వద్ద నుంచి రూ.1.50 లక్షలు విలువైన 30 గ్రాముల బంగారు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

చెరువు కట్టలన్నీ ముళ్ల పొదలాయె

● ఐదేళ్ల వైకాపా పాలనలో మరమ్మతులు శూన్యం ● భద్రతపై అనుమానాలు

న్యూస్‌టుడే: ఆత్మకూరు

హంద్రీనీవా నీటితో రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని చెరువులు పూర్తిగా నిండుకుండను తలపిస్తున్నాయి. వందలాది మంది ఆయకట్టు రైతులు చెరువులోని నీటినే నమ్ముకొని వరి పంటలను సాగు చేశారు. వైకాపా గత 5 సంవత్సరాల పాలనలో చెరువుల మరమ్మతులను పూర్తిగా విస్మరించింది. కనీసం చెరువు కట్టపై పెరిగిన ముళ్లపొదలను తొలగించేందుకు ప్రయత్నాలు చేయలేదు. అమృత్ సరోవర్ కేంద్ర పథకంలో భాగంగా కేవలం కొన్నింటిలో తూతూమంత్రంగా పనులు చేయించారు. వేసవిలో చెరువులో నీరు తగ్గుతుంది కావున ఆ సమయంలో పనులు చేసేందుకు అనువుగా ఉంటుంది. ఉపాధి హామీ పథకంలో భాగంగా చెరువు కట్టపై ముళ్లపొదలు తొలగించడం, పూడిక తీత పనులు చేయవచ్చు. అయితే అలాంటి ఆలోచనే చేయలేదు.

● నియోజకవర్గం వ్యాప్తంగా 52 చెరువులు ఉండగా అందులో 44 చెరువుల్లో హంద్రీనీవా నీరు చేరుతోంది. చెరువుల్లో గత 5 సంవత్సరాల నుంచి పూడిక తీత పనులు చేయలేదు. నీటి నిల్వ స్థాయి తగ్గిపోయింది. చెరువు కట్టలమీదుగా ప్రయాణం చేయడం ప్రజలకు ఇబ్బందిగా మారింది. ఆత్మకూరు మండలంలో 9 చెరువులు ఉండగా మదిగుబ్బ, తోపుదుర్తి, బి.యాలేరు, సింగంపల్లి-2 చెరువుల్లో గత తెదేపా హయాంలో నీరు-చెట్టు పథకంలో భాగంగా పూడికతీత పనులు చేశారు. బి.యాలేరు చెరువు కట్టపై 10 అడుగుల ఎత్తు కంప చెట్లు పెరిగాయి.

● చెట్లు ఎక్కువగా పెరిగితే కట్ట నాణ్యత దెబ్బతినడం, పగుళ్లు రావడం, లీకేజీలకు కారణాలు అవుతాయి. రాప్తాడు మండలంలోని చెరువుల దుస్థితి దయనీయంగా మారింది. రాప్తాడు చెరువు కట్ట కనిపించనంతగా చెట్లు పెరిగిపోయాయి.




ముళ్లపొదలతో పూర్తిగా మూసుకుపోయిన మదిగుబ్బ చెరువు కట్ట



ఆత్మకూరు మండలం బి.యాలేరు చెరువు కట్టపై..

నిధులు వచ్చిన వెంటనే పనులు

అనేక చెరువులపై ప్రస్తుతం ఎక్కువగా ముళ్లపొదలు పెరిగిన మాట వాస్తవమే. నీరు ఎక్కువగా ఉన్నందున పనులు చేయడం ఇబ్బందిగా ఉంటుంది. నీరు తగ్గిన వెంటనే పూడికతీత, ముళ్ల పొదలు తొలగింపు పనులు చేపడతాం. చెరువు కట్టల నాణ్యతను పరిశీలించి కట్ట ఎత్తు పెంచడం, వెడల్పు పెంచడం వంటి పనులు చేస్తాం.
- కృష్ణ కుమార్, ఏఈ ఇరిగేషన్, ఆత్మకూరు



రాప్తాడు చెరువు కట్ట దుస్థితి ఇదీ..

అఖిలాండేశ్వరి... అభయప్రదాయిని

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. పలు ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహిస్తున్నారు. రోజుకో రూపంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి.. కొలువు దీరుస్తున్నారు. ఆలయాలకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని తరిస్తున్నారు.



అనంతలో విశేషపూజలు

నవమి రోజు జగజ్జనని వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. అనంతపురం నగరం కొత్తూరు అమ్మవారిశాలలో కన్యకాపరమేశ్వరి దేవిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ రకాల విశేష పూజలు నిర్వహించారు.

- న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం



మహాచండీ అలంకరణలో దుర్గాదేవి

లేపాక్షిలో దసరా వేడుకలు


లేపాక్షి, న్యూస్‌టుడే: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలో దుర్గాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో సుప్రభాతసేవ, సప్తశతి పారాయణం, అభిషేకాలు, అర్చనలు చేశారు. మహాచండీగా అమ్మవారు దర్శనమిచ్చారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, వసుంధర దంపతుల ఆధ్వర్యంలో నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్, తెదేపా మండల కన్వీనర్ జయప్ప, ఎంపీటీసీ సభ్యురాలు లలిత పర్యవేక్షించారు.

మహిషాసుర మర్దినిగా దుర్గమ్మ

ధర్మవరం, న్యూస్‌టుడే: దసరా శరన్నవరాత్రులు ధర్మవరంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని దుర్గమ్మ, పెద్దమ్మ, కన్యకాపరమేశ్వరి, చౌడేశ్వరి అమ్మవార్లను పలు రూపాల్లో సుందరంగా అలంకరించారు. భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



దుర్గాదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి



దీపకాంతుల్లో పెద్దమ్మ తల్లి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : బుక్కరాయసముద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద వెలసిన పెద్దమ్మ తల్లి ఆలయంలో దేవీనవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. ఆయుధ పూజను పురస్కరించుకొని అర్చకులు అమ్మవారికి దీపాలంకరణ చేశారు. దివ్యరూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

దుర్గంలో చండీహోమం

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం పట్టణంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లను మహిషాసుర మర్దినిగా కొలువుదీర్చి... పూజలు చేశారు. నగరేశ్వరస్వామి ఆలయంలో చండీహోమం, దుర్గా సప్తశతి పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్దసంఖ్య భక్తులు తరలివచ్చి హోమంలో పాల్గొన్నారు.

